సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి ఏప్రిల్ సోమవారం 03- ఆదివారం 09 ఏప్రిల్ 2017 సంపుటి : 2 సంచిక 28 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 | వెల : రూ. 5.00

వివరాలు2లో...

పౌరులు-చట్టాలు

వివరాలు3లో...
ఎస్‌బీఐలో ఆరు బ్యాంకుల విలీనం

వివరాలు4లో...
ఆరోగ్యం
కొబ్బరి నీళ్ళు తాగండి

వివరాలు7లో...

కార్మికుల డ్యూటీల్లో జబ్లింగ్

వివరాలు8లో...

ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం

ముస్లింలకు అన్యాయం

మైనార్టీల్లో తీవ్ర అసంతృప్తి

రాజధాని వార్తలు డెస్క్ : రాష్ట్రంలో ముస్లింలకు చంద్రబాబు ప్రభుత్వంలో మరోసారి అన్యాయం జరిగింది. మైనార్టీల్లో సింహభాగం ముస్లింలే అయినా ప్రజాప్రాతినిధ్యంలో మాత్రం సరైన చోటు దక్కడంలేదు. రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు ఆస్తులు తక్కువేమీకాదు, అయినా ఇంతవరకు వక్ఫ్‌బోర్డు ఏర్పాటు చేయలేదు. పశ్చిమగోదావరి నుంచి ఎన్నికైన ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్ ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకంటే మూడేళ్లు పార్టీలో సీనియర్ అంతేకాకుండా అవినీతి మరకలులేని, పార్టీ విధేయుడిగా పేరుతెచ్చుకున్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం ఆయన్ను మైనార్టీ మంత్రిత్వశాఖ మంత్రిగా నియమించకుండా గతంలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పల్లెరఘునాథ్‌రెడ్డిని మైనార్టీని నియమించడంతో వామపక్షాలు కూడా నిందించాయి. ఒకే వర్గానికి చెందిన వారికి అధిక ప్రాధాన్యత ఉన్న పదవులు కట్టబెడుతున్న ప్రభుత్వం మైనార్టీలను మాత్రం వివక్షకు గురిచేయడంతో తీవ్ర అసంతృప్తి రగులు కుంటోంది.వైసీపీ నుంచి మంత్రి పదవి ఆశించి తెలుగుదేశంలోకి మారిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పదవిని ఆశించారు. అయితే ఆయనకు కూడా చంద్రబాబు మొండిచెయ్యే చూపారు. అలాగే వైసీపీ నుంచి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషాకు మంత్రిపదవి ఆశ చూపి చివరి నిముషంలో బీసీ వర్గానికి ప్రాతినిధ్యం కలిగేలా పశ్చిమ గోదావరికి చెందిన పీతాని సత్యనారాయణకు మంత్రి పదవి ఇవ్వడంతో రాష్ట్ర ముస్లింలంతా మనోవేధనకు గురవుతున్నారు. మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పదేపదే చెప్పుకునే ప్రభుత్వం రంజాన్‌తోఫా పేరుతో సేమ్యాలు ఇవ్వడం తప్ప చేసింది ఏమీలేదని ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. 13 జిల్లాలకు కలిపి 60 లక్షల మంది పైగా ఉన్న ముస్లింలకు కేబినెట్‌లో స్థానం లేకపోవడం విచారించదగ్గ విషయం. దీని విషయంపై రాష్ట్రంలోని అన్ని ముస్లిం సంఘాలతో కలసి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని మైనార్టీ సంఘాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా గిరిజనులను కూడా చంద్రబాబునాయుడు విస్మరిస్తున్నారని ఆ వర్గాలు ఆక్రోషం వెళ్ల గక్కుతున్నాయి.

కాగా, ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్ ఒక్కరే మంత్రివర్గ విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలీల్‌ఖాన్, చాంద్‌బాషాలు కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. రాజధాని వార్తలు డెస్క్‌వారి వారి ప్రతిస్పందనను తెలుసుకోవడానికి ప్రయత్నించగా, ముగ్గురి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉన్నాయి.

తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయాలి

మహ్మద్ ఫారుక్ షుబ్లీ

టీడీపీ పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నుంచి ఆవిర్భవించిందని స్వర్గీయ ఎన్.టి రామారావు చెప్పారని, అయితే అందుకు విరుద్ధంగా తెలుగుదేశం నడుస్తోందని సామాజిక కార్యకర్త మహ్మద్ ఫారుక్ షుబ్లీ అన్నారు. ఇంతకుముందు ఏర్పాటు చేసిన మంత్రివర్గంలోనూ, ఇప్పుడూ ముస్లిం మైనార్టీలు తీవ్ర వివక్షకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశంలో ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులైనా వెంటనే రాజీనామా చేసి బయటకు వచ్చి ముస్లింల సత్తా చూపాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఈ వివక్షపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండు చేశారు. ముస్లింలు ఏ వర్గానికి వ్యతిరేకం కాదని, ముస్లిం అణచివేత ధోరణులకు వ్యతిరేకంగా గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఫారుక్ వెల్లడించారు.

చంద్రబాబుకు రాజీనామా అందిస్తా : చింతమనేని

దెందులూరు: మంత్రి పదవి దక్కకపోవడంతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ విషయంపై చింతమనేని మాట్లాడుతూ మంత్రి పదవి రాకపోవడంతో నిరాశ చెందానని చెప్పారు. పార్టీలో ఎప్పుటి నుంచో ఉన్నాం.. ఎన్నో కష్టాలు పడ్డామని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబుకు నేరుగా రాజీనామా లేఖ అందజేస్తానని చింతమనేని స్పష్టం చేశారు. చింతమనేనిని బుజ్జగించేందుకు పార్టీ నేతలు రంగంలోకి దిగారు.

ఏపీ మంత్రివర్గ విస్తరణ

కొత్తగా 11 మందికి చోటు, నలుగురు ఫిరాయింపుదారులకు స్థానం

రావా ప్రతినిధి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత మంత్రుల్లో ఐదుగురిని తొలగించి.. కేబినెట్‌లోకి కొత్తగా 11 మందిని తీసుకున్నారు. ఆదివారం ఉదయం వెలగపూడి సచివాలయం వద్ద గవర్నర్ నరసింహన్ కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎంతో సహా మంత్రుల సంఖ్య 26కు చేరింది. ఊహించినట్టుగానే చంద్రబాబు కొడుకు నారా లోకేశ్‌కు మంత్రి పదవి దక్కింది. ఆయన ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన సంగతి తెలిసిందే. టీడీపీ సీనియర్ నేతలు కిమిడి కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులుకు చంద్రబాబు కేబినెట్‌లో బెర్తులు దక్కాయి. వీరితో పాటు నక్కా ఆనంద్‌బాబు, పితాని సత్యనారాయణ, కొత్తపల్లి జవహర్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇక చంద్రబాబు మంత్రి వర్గ విస్తరణలో ఫిరాయింపుదారులకు పెద్దపీట వేశారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు మంత్రి పదవి ఇస్తారని ముందు నుంచి వార్తలు రాగా.. ఆమెతో పాటు అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, సుజయకృష్ణరంగారావులకు మంత్రి పదవులు దక్కాయి. తొలుత కళా వెంకట్రావు, ఆ తర్వాత నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత లోకేశ్.. చంద్రబాబుకు, గవర్నర్ నరసింహన్‌కు పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మంత్రుల శాఖల్లోనూ భారీగా మార్పులు చోటు చేసుకోనున్నాయి.

మంత్రివర్గ విస్తరణలో చంద్రబాబు అగ్రవర్ణాకు పెద్దపీట వేశారు. కేబినెట్ నుంచి ఇద్దరు మహిళలను తొలగించి విస్తరణలో ఒక్కరికే అవకాశం ఇచ్చారు. గిరిజనులకు, మైనార్టీలకు చోటు దక్కలేదు. మంత్రి వర్గ విస్తరణపై టీడీపీలో అసంతృప్తి రాజుకుంది. ఫిరాయింపుదారులకు మంత్రి పదవులు ఇవ్వడంపై టీడీపీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఇక కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైనవారు, మంత్రి పదవులు ఆశించిన సీనియర్లు, మంత్రిపదవి ఆశతో 21 మంది వైసీపీ పార్టీ నుంచి ఫిరాయించగా, వారిలో నలుగురికి స్థానం దక్కింది. పదవులురాని నేతలు రగిలిపోతుండగా, టీడీపీ నేతలు వీరిని బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఉద్వాసనకు గురైనవారు..

కిమిడి మృణాళిని,
బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ,
పీతల సుజాత ,
రావెల కిషోర్‌బాబు ,
పల్లె రఘునాథ్‌రెడ్డి

కొత్త మంత్రులు వీళ్లే..

నారా లోకేశ్ (ఎమ్మెల్సీ)
కిమిడి కళావెంకట్రావు (ఎమ్మెల్సీ)
సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (ఎమ్మెల్సీ)
నక్కా ఆనంద్‌బాబు (ఎమ్మెల్యే)
పితాని సత్యనారాయణ (ఎమ్మెల్యే)
కొత్తపల్లి జవహర్ (ఎమ్మెల్యే)
కాల్వ శ్రీనివాసులు (ఎమ్మెల్యే)
భూమా అఖిలప్రియ (ఎమ్మెల్యే)
అమర్‌నాథ్‌రెడ్డి (ఎమ్మెల్యే)
ఆదినారాయణరెడ్డి (ఎమ్మెల్యే)
సుజయకృష్ణరంగారావు (ఎమ్మెల్యే)

కొత్త మంత్రులతో కలిపి జిల్లాల వారీగా మంత్రుల జాబితా ఇదే..

శ్రీకాకుళం: అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు
విజయనగరం: సంజయ్ కృష్ణరంగారావు
విశాఖపట్నం: గంటా శ్రీనివాసరావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు
తూర్పుగోదావరి: యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప
పశ్చిమగోదావరి : కేఎస్. జవహర్, పితాని సత్యనారాయణ, మాణిక్యాలరావు
కృష్ణా : కామినేని శ్రీనివాసరావు, దేవినేని ఉమ, కొల్లు రవీంద్ర
గుంటూరు: ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు
ప్రకాశం: సిద్ధా రాఘవరావు
నెల్లూరు: నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
కడప: ఆదినారాయణరెడ్డి
కర్నూలు: కేఈ కృష్ణమూర్తి, భూమా అఖిలప్రియ
అనంతపురం: పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు
చిత్తూరు: నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్, అమర్‌నాథ్

లోకోష్‌కుఐటీ, పంచాయితీరాజ్

మంత్రుల శాఖల్లో భారీగానే మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు తప్ప దాదాపు అందరి శాఖలు మారనున్నాయని సన్నిహిత వర్గాల సమాచారం ఎమ్మెల్సీగా ఎన్నికై తాజా కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు నారా లోకేశ్‌కు పంచాయతీ రాజ్, ఐటీశాఖ అప్పగించే అవకాశంఉండగా, మంత్రి గంటా శ్రీనివాసరావు శాఖ మార్చే అవకాశం ఉంది. అలాగే, ఉప ముఖ్య మంత్రుల శాఖల్లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం

రావా ప్రతినిధి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత భారీగా జరిగింది. మొత్తం 11 మంది మంత్రులు పూర్తిగా తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు.వీరిలోఎమ్మెల్సీ లోకేశ్, సుజయ్‌కృష్ణరంగారావు,భూమా అఖిలప్రియలు ప్రమాణ చేసే సమయంలో తడబాటుకు గురయ్యారు. వీరు ముగ్గురు తొలిసారి మంత్రులుగాబాధ్యతలు చేపట్టటం గమనార్హం. కాగా లోకేశ్ ఎమ్మెల్సీ ఇటీవలే ఎన్నికయ్యారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చేసిన అఖిల ప్రియా అందరికంటే పిన్నవయస్కురాలు.

పాదాభివందనాలు

ప్రమాణ స్వీకారం అనంతరం కొందరు నేతలు చంద్రబాబుకు పాదాభివందనం చేశారు. ముఖ్యమంత్రి కుమారుడు లోకేశ్ తండ్రికి, గవర్నర్‌కు పాదాభివందనం చేశారు. ఇక మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన నక్కా ఆనందబాబు, జవహార్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.

'ఏపీ రాజకీయ చరిత్రలో బ్లాక్ డే'

రాజ్యాంగాన్నికాపాడాల్సిన వారే ఉల్లంఘిస్తున్నారు : వైఎస్ జగన్

హైదరాబాద్: ఏపీ రాజకీయచరిత్రలో ఆదివారం బ్లాక్‌డేగా మిగులుతుందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించిన నలుగురు ఎమ్మెల్యేలను ఆంధ్రప్రదేశ్ కేబినెట్‌లోకి తీసుకోవడం రాజ్యాంగానికి, రాష్ట్రానికి జరిగిన ఘోర అవమానమన్నారు. నేడు జరిగింది కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కాదని, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే ఒక బ్లాక్ డే అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం అమరావతిలో జరిగిన ఏపీ ప్రభుత్వ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నలుగురు పార్టీ ఫిరాయింపుదార్లకు మంత్రిపదవులు కట్టబెట్టడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2014 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి టీడీపీలోకి చేర్చుకోవడమే దిగజారుడు చర్య అని అలాంటిది ఆ కొనుగోలు చేసిన వారిలో నలుగురిని పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండా, అనర్హత వేటు వేయకుండా మంత్రులుగా ప్రమాణం చేయించడం రాజ్యాంగ ఉల్లంఘన అనే బరితెగింపు చర్యే అని ధ్వజమెత్తారు. వీరంతా ఎన్నికల అయిన పార్టీ బీఫామ్‌ను, యాంటీ డిఫెక్షన్ చట్టాన్ని ఉల్లంఘించినవారేనని, ఇలాంటి వారితో ఏకంగా మంత్రులుగా ప్రమాణం చేయించడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు.

స్పీకర్ అందదండలతో ముఖ్యమంత్రి ఈ రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ అన్నీ తానై దగ్గర ఉండి మరీ ఇందులో పాలుపంచుకున్నారని, రాజ్యాంగాధిపతిగా రాష్ట్రంలో ఉండాల్సిన గవర్నర్ దగ్గర ఉండి మరీ రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమంలో పాలుపంచుకున్నారని దీనిని ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్నవాళ్లు సమర్థించగలరా అని నిలదీశారు. చంద్రబాబు చేస్తున్న పనుల్ని సామాన్యులు, మేధావులు గమనించాలని వైఎస్ జగన్ కోరారు.

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వారంతా కలిసి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో ఇక రాష్ట్రంలో ఎన్నికలకు, ప్రజాస్వామ్యానికి, మంత్రి మండలికి, లా అండ్ ఆర్డర్‌కు అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఈ చర్యలన్నింటిని ఒక ఎంతోకాలం ప్రజలు సహించబోరని, త్వరలో వారికి సరైన తీర్పునిచ్చి బుద్ధి చెబుతారని వైఎస్ జగన్ హెచ్చరించారు.

రాజధాని వార్తలు కలం

నామమాత్ర వేసవి చర్యలు

దేశవ్యాప్తంగా ఎండలు పెరిగాయి. రాష్ట్రంలో భానుడి ప్రతాపానికి ప్రజలేకాదు, పశుపక్ష్యాదులు కూడా అల్లాడుతున్నాయి. ఏప్రిల్ మొదటివారంలోనే ఇలా ఉంటే మేలో అగ్నిజ్వాలలను తలపిస్తుందని భావిస్తున్నారు. వృద్ధులు,పిల్లలు,మహిళలు ఇప్పటికే నానా బాధలు పడుతున్నారు. అంతేకాదు 11.30 నుంచి రోడ్లన్నీ నిర్మానుష్యమైపోతున్నాయి. ఇప్పటికే ఎండదెబ్బ మృతులు నమోదు అవుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత చర్యల్లో భాగంగా రాష్ట్రానికి రూ. 9 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుంది. అనంతపురం, చిత్తూరు,ప్రకాశంజిల్లాలకు కోటిరూపాయలు విడుదల చేయనుండగా, మిగతా జిల్లాలకు రూ. 60 లక్షలు విడుదల చేసింది. ఈ డబ్బుతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం వైద్యశాఖకు ఆదేశాలు జారీ చేసింది. స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రయాణికుల కోసం అనేక చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకొస్తున్నాయి. పాదాచారులు, రిక్షాకార్మికులు, ఆటోడ్రైవర్లు తమ దాహార్తిని తీర్చుకునేందుకు అన్ని సెంటర్లలోనూ తాగునీటిని ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. అయితే ఇప్పటికే మే నెల ఎండలు ప్రజలను భయపెడుతున్నా విజయవాడ, గుంటూరుతో సహా ఇప్పుడిప్పుడే తాగునీరు చలివేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వం మజ్జిగ, ఓఆర్ఎస్ కోసం వెచ్చించిన నిధులను జేబుల్లో వేసుకోకుండా అధికారగణం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. వేసవి చలివేంద్రాల కోసం ఏర్పాటు చేసిన ప్రతిపైసా ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఖర్చు చేయాలి.

రెండేళ్ల క్రిందటి వరకు రాజధాని ప్రాంతం అంతటా పచ్చని పొలాలతో అందంగా, ఆహ్లాదంగా, ఉండేది. అరటి చెట్ల పొలాలనుదాటుతుంటే మండుటెండల్లో కూడా సుతిమెత్తని చల్లటి గాలి జివ్వున వీచేది. ప్రస్తుతం ఆభూములను రాజధానికోసం తీసుకోవడంతో దాదాపు 50 వేల ఎకరాల భూమి బంజరుగా మారింది. వాటిపై రోడ్లు వేస్తూ, సిమెంటుకాంక్రీటుతో నింపుతూ ఎండలను మరింత తీవ్రతరం చేస్తున్నారు. పెద్దపెద్ద చెట్లతో కళకళలాడే ఆ ప్రాంతం అంతా ప్రస్తుతం అవన్నీ నరికివేసి, వాహనదారులు కాసేపు సేదతీరాలన్నా నీడకరువై అల్లాడి పోతున్నారు. ఎంతో ముందు జాగ్రత్తతో అందంగా, అధునాతనంగా కట్టామని చెబుతున్న సచివాలయం, శాసనసభ ప్రాంతాల్లో ఒక్క చెట్టుకూడా లేక బయట కాలు పెడుతుంటే ఉద్యోగులు మలమల మాడిపోతున్నారు. సచివాలయంలో పనులపై వచ్చే వారి విషయం మరింత దారుణంగా ఉంది. ఇదిలా ఉంటే మెట్రో ట్రైన్ పేరుతో మరిన్నిచెట్లు నరుకుతూ పోతున్నారు. ఇదే మెట్రోట్రైన్‌కోసం బెంగళూరులో చెట్లు తొలగిస్తామంటే అక్కడి విద్యార్థులు, స్వచ్ఛంధసంస్థలు పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు చేపట్టాయి. అయితే ఇక్కడి ప్రజలకు అంతటి అవగాహనలేదు. దీంతో ఆకాశహర్మ్యాలు కడతామంటూ ప్రభుత్వం ప్రజలను ఊరిస్తుంటే ఇప్పటివరకు కనీస సౌకర్యాలు లేని ప్రాంతం సింగపూర్, మలేషియా, జపాన్,చైనాల్లా మారిపోతుందని తాము అభివృద్ధిలో ముందుకెళుతున్నామనుకుంటున్నారు గాని రాబోయేరోజుల్లో ఇదంతా కాంక్రీట్ జంగిల్‌గా వేసవితాపానికి గురవుతామన్న ధ్యాసేలేకుండా పోయింది. మెట్రోపాలిటన్ సిటీలైన చెన్నై, బెంగుళూరు ప్రజలు ఇప్పటికే నగరీకరణ నేపథ్యంలో అనేక సమస్యలు ఎదుర్కోవడంతో వారంతా చెట్ల వల్ల కలిగే లాభాలు, అవిలేకుండా జరిగే వినాశనం గుర్తించగలిగారు. నగరీకరణపై ఇక్కడ ప్రజలకున్న మోజుతోపాటు వెనుకబాటుతనం, అరిచేతిలో వైకుంఠం చూపే ప్రభుత్వం ఉండటంతో పాడిపంటలతో అలరారే రాజధానిప్రాంతం ఎడారులుగా మారుతోంది. అడవుల నరికివేత భూమిలో నీరు ఇంకకుండా ఇంటి చుట్టూ గచ్చు చేయించడం కూడా ఒక కారణమే.. ఏది ఏమైనా ఇప్పటికే పల్లె ప్రాంతం దాహం కేకలు వేస్తుంది. అన్నిచోట్లకు ట్యాంకుల ద్వారా అయినా నీరు చేర్చేందుకు కృషి చేయాలి. పల్లెలు పట్నాలు తేడాలేకుండా విద్యుత్, నీటిసరఫరా చేయాలి. అదేవిధంగా ఎండాకాలంలోనే చెరువు, కాల్వగట్లు, గోదావరి, కృష్ణా ఆయకట్టుప్రాంతాల్లో ఆయకట్టు ప్రాంతాల గట్ల మరమ్మతు చేయించాలి. లేకుంటే రానున్న వర్షాల్లో గట్లు తెగి ఊర్లకు ఊర్లు మునిగి పోయే ప్రమాదం ఉంటుంది. ఏది ఏమైనా ఎండాకాలం ప్రజలు జాగరూకతతో వ్యవహరించాలి. నగరీకరణ నేపథ్యంలో పశుపక్ష్యాదుల అంతరించపోతున్నాయి. ఈ పరిస్థితిని సరిదిద్దటానికి పక్షులు,జంతువుల కోసం ఇళ్లల్లోనూ, బజార్లలోనే వాటి కోసం నీటిని పెడితే మంచిది. సమస్త జీవకోటి సూర్యప్రతాపానికి సొమ్మసిల్లి పడిపోతుండగా, మనిషిగా మన కర్తవ్యం నెరవేర్చడం కనీస ధర్మం.

'మా' కార్యవర్గప్రమాణస్వీకారం

హైదరాబాద్: మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడిగా శివాజీరాజా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఫలింనగర్ కల్చరల్ సెంటర్‌లో 'మా' తొలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 'మా' కార్యవర్గ సభ్యులతో తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. మా కార్యదర్శిగా నరేశ్ కూడా ప్రమాణం చేశారు.

పౌరులు-చట్టాలు

Law-Citizen

లీగల్ కాలమ్
కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది
98495 68901 / 83309 68901
katuruRavindraTrivikram@gmail.com

ప్రపంచంలో మనది అతిపెద్ద ప్రజాస్వామ్యం ఎలాగో, ప్రపంచ రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం అతిపెద్ది. అమెరికా రాజ్యాంగంలో కేవలం ఏడు అధికరణాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా రాజ్యాంగంలో 128 అధికరణలు, కెనడా రాజ్యాంగంలో 147 అధికరణలూ ఉన్నాయి.

ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాక భారత రాజ్యాంగం తయారు చేయబడింది. అనేక అధికరణలను ఇతర రాజ్యాంగాల నుంచి అరువుతెచ్చుకున్నా,

మన రాజ్యాంగం సుదీర్ఘకాలం నుండి ప్రశంసనీయంగా, ఉపయుక్తంగా ఉంది. మన రాజ్యాంగంలో అధికభాగం, మనదేశపరిస్థితులు, ప్రజల క్షేమం, అనేక ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని, ఈ క్రిందిలక్ష్యాలతో రాజ్యాంగ రచన చేశారు.

ప్రస్తుతం ఉన్నరాజ్యాంగాలలోని ఉత్తమ అంశాలను చేరుస్తూ, మనదేశ అవసరాలకు అనుగుణంగా మనరాజ్యాంగాన్ని రూపొందించటం

రాజ్యాంగ వినియోగంలో రోగాల ఇబ్బందులు, సమస్యలను దృష్టిలో ఉంచుకుంటూ, నివారణలను పొందుపరచడం.

1935 నాటి భారత ప్రభుత్వచట్టం నుండి స్వీకరించబడిన పరిపాలనా అంశాలను పొందుపరచడానికి అవకాశం కల్పిస్తూ-బాల్లావస్థలో ఉన్న రాజ్యాంగం సజావుగా పనిచేసేలా రచించటం, ప్రచ్ఛన్నంగా, కృత్రిమమైన, భంగకరమైన అంశాలకు తావులేకుండా చెయడం, వెనుకబడిన షెడ్యూల్డ్‌కులము, జాతులు, ఇతర వరాలు, వివిధభాషల రక్షణవంటి అంశాలను విస్మరించకుండా మన విశాల దేశపరిస్థితులకు తగినట్లు తయారు చెయ్యడం, రాష్ట్రాలకు సూచనాత్మక నిబంధనలు (Direction principles) శాసన, పరిపాలనా సంబంధాలకుగాను రూపొందించడం

కేంద్ర, రాష్ట్రాల మధ్య శాసన, పరిపాలనాత్మక అంశాలఘర్షణకు తావులేని విధంగా ఏర్పాట్లు (provinsions) పొందుపరచటం

పాక్షికంగా రాష్ట్ర, కేంద్రలక్షణాలు

మన రాజ్యాంగం ప్రధానంగా సంయుక్త (Federal) లక్షణాలు కలిగిఉంది. అయితే కేంద్రీకృత లక్ష్యణాలు లేకపోలేదు. దేశాధ్యక్షుడు రాజ్యాంగ అధిపతి ఆయన అధికారానికి లోబడే ప్రభుత్వం పని చేస్తుంది. అయితే, రాజ్యాంగంలోని 74 (1) అధికరణం ప్రకారం, ఒక కేంద్రమంత్రి మండలి, ప్రధాని నాయకత్వంలో పరిపాలన సాగిస్తుందని, దేశాధ్యక్షుడు తన అధికారనిర్వహణలో మంత్రిమండలి సలహాలను స్వీకరించాలనీ తెలపటం జరిగింది.

అంటే, రాష్ట్రపతి అధికారాలు నామమాత్రమేనని మనంఅర్థం చేసుకోవాలి ఆయనను వ్యగ్యంగా 'రబ్బరుస్టాంపు' (rabbar stamp) అంటుంటారు. ప్రధాని నేతృత్వంలోని మంత్రిమండలి సలహాలను ఆయన పాటించాల్సి ఉంటుంది. కాకపోతే, వివాదాస్పద అంశాలమీద పున:పరిశీలనకు పంపొచ్చు. అలా పంపుతూ తన అభిప్రాయాలను ఏ అంశాలమీద పున:పరిశీల జరగాలో విశదీకరించవచ్చు.

ప్రధానితో కూడిన మంత్రిమండలిలో సభకు బాధ్యతవహించాలి. అంటే జవాబు దారీతనం వహించాలి. లోక్‌సభ ప్రభుత్వ చర్యలను విశ్లేషించి, మెజారిటీ ప్రజల అభిప్రాయంతో ప్రభుత్వం నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. సాధారణ పరిస్థితిల్లో రాష్ట్రాల్లో స్వయంపాలితంగా ఉన్నా ఆత్యయిక, యుద్ధ పరిస్థితిలో కేంద్రం చేతుల్లో అధికారం కేంద్రీకృతమై ఉంటుంది.

సత్యంబాబు విడుదల

రాజమహేంద్రవరం : ఆయేషామీరా హత్యకేసులో ఎనిమిదిన్నరేళ్లు జైలు శిక్షను అనుభవించి నిర్దోషిగా తేలిన పిడతల సత్యంబాబు ఆదివారం ఉదయం రాజేమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యాడు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ' ఇప్పటికి న్యాయం జరిగింది. నా కుటుంబం చాలా దీనావస్థలో ఉంది. నేను లేకపోతే నా తల్లి.. చెల్లి ఏమైపోతారు నాకు తెలుసు. నేను జైలుకు వచ్చినప్పటి నుంచి నా కష్టపడి చెల్లెల్ని పెంచింది. నా తల్లిరుణాన్ని మర్చిపోలేను. నా తల్లి తపన నాకు తెలుసు. కన్నపేగు బాధ నాకు తెలుసు. కొన్నేళ్ల తర్వాత నా తల్లిస్పర్శను చూశాను. ఇప్పుడు బయటకు ఏంచేయాలో అర్థం కావడంలేదు. నాలాగా ఎంతో మంది అన్యాయంగా జైల్లో మగ్గుతున్నారు.. వారందరిపై ప్రభుత్వం దృష్టి సారించి న్యాయం చేయాలి.. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ చేశాను. అందరి సహకారంతో బయటకు వచ్చాను' అన్నారు. ఆయన వెంటన అతని తల్లి మరియమ్మ, న్యాయవాదులు ఉన్నారు.

5న శ్రీరామనవమి ఆస్థానం

8 నుంచి వార్షిక వసంతోత్సవాలు



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 5న శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆస్థానం నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి హనుమంత వాహన సేవ నిర్వహించనున్నారు. మలయప్పస్వామి శ్రీరామచంద్ర మూర్తి రూపంలో ఆంజనేయునిపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వ నున్నారు. అదే రోజు రాత్రి 10 గంటలకుఆలయంలోఆస్థానంనిర్వహించనున్నారు . ఇక 6న రాత్రి 8 గంటలకు ఆలయంలో శ్రీరామపట్టాభిషేకం నిర్వహించ నున్నారు. తిరుమల ఆలయంలో ఈ నెల 8 నుంచి 10 ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపన తిరుమంజనం, ఇతర శాస్త్రోక్తంగా పూజల నిర్వహించనున్నారు. 9వ తేదీ ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య, భూదేవి సమేత మలయప్ప, సీతారామ లక్ష్మణ, ఆంజనేయుడు, రుక్మిణీ సమేత శ్రీ క్రిష్ణస్వామి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఇందులో భాగంగా ఈ మూడు రోజులూ కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. రెండో రోజు సహస్రకళశాభిషేకం, మూడో రోజు తిరుప్పావడసేవ కూడా రద్దు చేశారు.

బొజ్జలతో మాట్లాడిన చంద్రబాబు

రా.వా.ప్రతినిధి; విజయవాడ: మంత్రివర్గ విస్తరణసందర్భంగా పదవి కోల్పోయిన మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడారు. ఆయన రాజానామా విషయం తెలుసుకున్న బాబు మూడుసార్లు బొజ్జలకు ఫోన్‌చేసి మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణకు గల కారణాలను ఆయనకు వివరించారు. దీనికి స్పందించిన బొజ్జల పరిస్థితిని అర్థం చేసుకున్నట్లు తెలిపారు. బొజ్జలను ఎవరో రెచ్చగొడుతున్నారని అధిషా'నం అభిప్రాయపడుతోంది.ఉదయం బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను గవర్నర్, ముఖ్యమంత్రికి పంపించారు.

బుర్జ్ ఖలీఫా ఆవరణలో అగ్నిప్రమాదం

దుబాయ్: ప్రపంచంలోనే అతిపెద్ద భవనమైన బుర్జ్ ఖలీఫా ఆవరణలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఖలీఫా పక్కనే నిర్మాణంలో ఉన్న భవనంలో ఆదివారం ఉదయం 6.30 గంటల సమయంలో భారీగా మంటలు చెలరేగాయి. వెంటనే సహాయక సిబ్బంది హెలికాప్టర్ల సాయంతో మంటలు అదుపుచేశారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. దట్టంగా పొగలు వ్యాపిస్తుండడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. మంటలు వ్యాపించిన భవనం దుబాయ్‌కి చెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థ ఎమ్మార్‌కి చెందిందిగా అధికారులుగుర్తించారు.

చలివేంద్రాలు తప్పనిసరి

రా.వా.ప్రతినిధి-వెలగపూడి : వెలగపూడి బస్సుస్టాప్‌లో సాయిగణేష్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్ర ఏర్పాటు చేసారు. పగటి ఉష్ణోగ్రాతలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణీకులకు, పనుల నిమిత్తం సచివాలయనికి వచ్చివచ్చి వెళ్లే పౌరుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామని సాయిగణేష్ ట్రేడర్స్ అధినేత జొన్నలగడ్డ మనోజ్ తెలిపారు. గత ఏడాది స్వచ్ఛంధ, రాజకీయపార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రతిచోటా చలివేంద్రాలు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారని, ఈ ఏడాది కూడా ఎండ తీవ్రతలు అదే స్థాయిలో ఉండటంతో ప్రజలను సూర్యతాపం నుంచి కాపాడటానికి తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణీకులు వీలయినంత వరకు పగటి పూట ప్రయాణాలు మానుకోవాలని, ఉదయం లేదా సాయంత్రపు వేళల్లో బయట పనులు చూసుకోవాలని మనోజ్ సలహా ఇచ్చారు.

భారత్ పెద్ద కప్పు కొట్టిన వేళ!

డెస్క్: అది 2011 ఏప్రిల్ 2. యావత్ భారతదేశం ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న రోజు. ఎందుకంటే అది వరల్డ్ కప్ ఆడుతున్న సమయం. ముంబయిలోని వాంఖెడె స్టేడియంలో వీక్షకులు వూపిరి బిగపట్టుకుని చూస్తున్న క్షణం. అప్పటికి భారత్ ప్రపంచకప్ గెలిచి 28 ఏళ్లు అవుతోంది. ఈసారి మాత్రం పెద్ద కప్పుభారత్‌దే అనుకుంటున్న సమయంలో నాటి టీం ఇండియా కెప్టెన్‌మహేంద్ర సింగ్ ధోనీ ఒక్క సిక్స్‌తో భారత్‌ను గెలిపించేశాడు. ఆ రోజునిగుర్తుచేసుకుంటూ బీసీసీఐ ట్విటర్‌లో ధోనీ సిక్స్ కొడుతున్న వీడియోను పోస్ట్ చేసింది.

ఇదేం దుబారా ?

ఇంట్లో ఈగల మోత, బయట పల్లకీల మోత

- **చంద్రబాబుపై కాగ్ ఫైర్**

రా.వా ప్రతినిధి- అమరావతి : చంద్రబాబునాయుడు పరిస్థితి ఇంటో ఈగలమోత , బయట పల్లకీల మోతగా మారింది. దేశానికి చెందిన అత్యున్నత ఆర్థిక పద్ధుల శాఖ కాగ్ రాష్ట్రంలో ఆర్థిక నిర్వహణ అధ్యానంగా ఉందనగా, యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూఎస్ఐబీసీ) ఆయనకు ట్రాన్స్‌ఫర్మెటివ్ చీఫ్ మినిస్టర్ అవార్డును ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణా తీరును కాగ్ తీవ్రంగా తప్పుపట్టింది. 2015-16లో జరిగిందని నివేదికలో పేర్కొంది. 2015-16 ద్రవ్యలోటు రూ.22,057 కోట్లుగా తేల్చింది. రెవిన్యూ రాబడులు అంచనాల కన్నా 1476 కోట్లు తగ్గడాన్ని ఆక్షేపించింది. నిధులను అధికంగా, అనవసరంగా పున: కేటాయింపులు చేసిన సందర్భాలను ఎత్తిచూపింది. ఆర్థిక శాఖ సంబంధిత ప్రభుత్వ శాఖలను మధ్య సమన్వయం లేకపోవడం ఇందుకు కారణంగా పేర్కొంది. గత ఏడాదిలో 2015-16 లో కేటాయింపుల ఆదేశాలను పరిశీలించగా 10,435 అంశాలకుగానూ 8,897 పున:కేటాయింపుల్లో నిర్దిష్ట కారణాలను తెలపకపోవడంపై చివాట్లు పెట్టింది. జీతాల చెల్లింపుల కోసం నిబంధనలకు విరుద్ధంగా రూ.4,650 కోట్ల మేర గంపగుత్త కేటాయింపుల చేసిందని కాగ్ తలంటింది. గత ఆడిట్ నివేదికల్లో దీనిపై ప్రత్యేకంగా ప్రస్తావించినప్పటి మళ్ళీ మొత్తం వ్యయంలో 28 శాతం, రాబడిలో 48 శాతం ఖర్చులను కొనసాగించే ధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. శాసనసభలో 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కాగ్ నివేదికలను ప్రవేశపెట్టింది. కార్యాచరణ ప్రణాళికలు, మార్గదర్శకాలు ఖరారు. కాకపోవడం వల్ల చాలా పథకాలను అమలు చేయలేకపోయారని ఎండగట్టింది. భారీ మిగుళ్ళుకు దారితీసిన అవాస్తవికమైన బడ్జెట్ కేటాయింపులు, అవసరమైన అనుబంధ గ్రాంట్లు, అసంబద్ధమైన పున: కేటాయింపులు బడ్జెట్ నిర్వహణ పేలవంగా వుందని పేర్కొంది. పథకాన్ని ఆరంభించకుండానే వ్యక్తిగత డిపాజిట్ ఖాతాకు బదిలీ చేయాలనే తలంపులతో నిధులను కేటాయించడం నియమాలు స్ఫూర్తికి, ఉద్దేశానికి అనుగుణంగా లేదని స్పష్టం చేసింది. గత సంవత్సరం ఒక్క పీడీ ఖాతా కూడా మూసివేయపోగా 14,721 కొత్త ఖాతాలను తెరవగా, దీనికి సంబంధించిన కారణాలు ఆడిట్‌కు సమర్పించిన రికార్డుల్లో లేవని చెప్పింది. మొత్తం 42,999 పీడీ ఖాతాల ద్వారా రూ. 41,0001. 13 కోట్ల చెల్లింపులు జరిగినప్పటికీ ఈ ఖర్చుల వాస్తవికతను పరిశీలించేందుకు అవసరమైన యంత్రాంగం లేదని, ఇవి ఆర్థిక వ్యవస్థలోని లోపాలనూ, నియంత్రణ అమలు కొరవడడాన్ని సూచిస్తోందని కాగ్ అభిప్రాయపడింది.

ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కిన పట్టిసీమ ఎత్తిపోతలకు సంబంధించి ఘనంగా చెప్పుకునే పథక అవినీతిని కాగ్ తూర్పారపట్టింది. పట్టిసీమ ఎత్తిపోతల పథక నిర్మాణంలో అంచనాకు మించి రూ.199 కోట్ల రూపాయల అదనపు భారం ప్రభుత్వం ఖజానాపై పడిందని వ్యాఖ్యానించింది. పట్టిసీమ టెండర్ ప్రీమియం గరిష్ట పరిమితిని సడిలించారని, అధిక ధరలతో టెండర్లను ఒప్పుకోవడం వల్ల వ్యయభారం అనవసరంగా పెరిగిందని తెలిపింది. పైపుల మీద రాయితీ వున్నా, సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని కాంట్రాక్టర్‌కు తిరిగి చెల్లించారని రిపోర్ట్ వెల్లడించింది. ఈపీసీ ఒప్పందాల్లో లేని నిబంధనల కారణంగా ప్రభుత్వం మరో రూ.20 62 కోట్ల నష్టపోయిందని వెల్లడించింది. పోలవరం కుడికాల్వ,డిస్ట్రిబ్యూటరీలు పూర్తికాకుండా పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టారని కాగ్ పేర్కొంది. అలాగే పురుషోత్తమట్టం పంపుహౌస్ పని విషయంలో ఐదేళ్ళ క్రితమే పూర్తయిన పనులకు ధర పెరుగుదలను చెల్లించిన కారణంగా గుత్తేదారుకు రూ.1.57 కోట్ల మేర లబ్ధి చేకూరింది. జాతీయ రైతుల కమిషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్రంలో 2 వేల మార్కెట్లు అవసరం వుండగా కేవలం 301 మార్కెట్లు మాత్రమే వుండడాన్ని ఆక్షేపించింది. వాటిలో కూడా మచ్చుకు తనిఖీ చేసిన 99 మార్కెట్ యార్డుల్లో 90 యార్డుల్లో ఎలాంటి లావాదేవీలు జరగలేదని తెలిపింది. పది మార్కెట్లలో ఇ-ట్రేడింగ్‌ను ప్రారంభించినప్పటికీ గ్రేడింగ్, నాణ్యతా ధృవీకరణ వంటి అవసరమైన సౌకార్యలు లేవని చెప్పింది. గుంటూరు ఎఎంసీలో 93.5 శాతం మిరప వర్తకం ఏకైక బిడ్ల ద్వారానే జరిగిందని పేర్కొంది. హంద్రీనీవా- సుజల స్రవంతి ప్రాజెక్టు ప్యాకేజీ - 53 పనుల పరిధి తగ్గినా ఒప్పంద విలువను తగ్గించకపోవడం వల్ల రూ.6.47 కోట్ల మిగుళ్ళు ఖజానా చేరకపోవడాన్ని గుర్తించింది. రుణమాఫీ పథకానికి 2015-16లో రూ.4,300 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.743 కోట్లు మాత్రమే పంపిణీ చేయగా మిగిలిన రూ.3,557 కోట్లను ఇతర పద్దులకు తరలించినట్లు ప్రస్తావించింది.

తాగునీటి సరఫరా విషయంలో పట్టణ సంస్థలు నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నాయని కాగ్ ఆక్షేపించింది. మచ్చుకు రాష్ట్రంలోని 8 పట్టణ సంస్థల్లో తనిఖీలు చేపట్టగా 78 శాతం ఇళ్లకు నీటి కనెక్షన్లు లేవని స్పష్టం చేసింది. అధికారులు అద్దెకు తీసుకున్న వాహనాల కోసం నియమవిరుద్ధమైన చెల్లింపులు జరుపుతున్నట్లు నివేదికలో పేర్కొంది. విద్యుత్ కేంద్రాల నిర్వహణలోనూ దుబారా జరుగుతున్న కాగ్ గుర్తించింది. బొగ్గు సేకరణ ఆర్డర్‌లో సరైన నిబంధనలు పొందుపర్చకపోవడం వల్ల 2014 నుండి 2016 వరకు దాదాపు రూ.918.61 కోట్ల రూపాయలు నివారించగల చెల్లంపులు చేయాల్సి వచ్చిందని తెలిపింది.

సీఎంకు అంతర్జాతీయ పురస్కారం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరో ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ పురస్కారం లభించింది. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూఎస్ఐబీసీ) ఆయనకు ట్రాన్స్‌ఫర్మెటివ్ చీఫ్ మినిస్టర్ అవార్డును ప్రకటించింది. కాలిఫోర్నియాలో మే 8వ తేదీన జరగనున్న రెండో వార్షిక పశ్చిమ తీర సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. అవార్డు స్వీకరణానంతరం

కీలకోపన్యాసం చేయాలని చంద్రబాబును కౌన్సిల్ ఛైర్మన్ జాన్ ఛాంబర్స్ ఆహ్వానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆహ్వానం అందింది. కాలిఫోర్నియాలోని మెన్లోపార్క్‌లో భారీస్థాయిలో ఏర్పాటయ్యే ఈ సదస్సుకు అమెరికాలోని ఆర్థిక సేవలు, శద్ధ ఇంధనం, ఆరోగ్య పరిరక్షణ, మౌలిక సదుపాయాలు, ఉత్పాదక పరిశ్రమలకు చెందిన దిగ్గజ పారిశ్రామికవేత్తలు హాజరవుతారు. అమెరికా మాజీ మంత్రి డాక్టర్ కండోలిజా రైస్, ఫిన్‌టెక్, ఐఓటీ అధిపతులతోపాటు అమెరికాలో భారత రాయబారి నవతేజ్ సర్న తదితరులు పాల్గొంటారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ కార్యదర్శి అరుణా సుందరాజన్‌కు ఇదే సదస్సులో ట్రాన్స్‌ఫార్మేటివ్ లీడర్‌షిప్' అవార్డును ప్రదానం చేస్తారు. రెండో వార్షిక పశ్చిమ తీర సదస్సు సందర్భంగా ప్రతిష్టాత్మక కంపెనీలు సిస్కో, గూగుల్, ఫేస్‌బుక్, లింకిడ్ ఇన్, ఎడోబ్, ఇన్‌టెల్, ఎయిర్ బీఎస్‌బీలతో వ్యాపార, వాణిజ్య అవకాశాలపై యూఎస్ఐబీసీ రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయనుంది. ఆయా కంపెనీల కార్యలయాలు సందర్శించే వీలు కల్పిస్తారు. సదస్సు తర్వాత రెండు రోజులపాటు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు జరుగుతాయి.

ఎంపీ రామ్మోహన్‌నాయుడి వివాహ ముహుర్తం ఖరారు!

శ్రీకాకుళం : బండారుసత్యనారాయణమూర్తి చిన్నకూతురు శ్రీశ్రావ్యతో ఎంపీ రామ్మోహన్‌నాయుడు వివాహం జరగనుంది. వివాహ వేడుకకు తేదీ ఖరారైంది. జూన్ 14న విశాఖలో ఆయన వివాహం అంగరంగ వైభవంగా జరగనుంది. ఇటీవలే శ్రీశ్రావ్యతో రామ్మోహన్‌నాయుడుకి నిశ్చితార్థమైంది. నిశ్చితార్థ వేడుకను సింపుల్‌గా ముగించినప్పటికీ, పెళ్లి మాత్రం ఘనంగా చేయాలని కుటుంబ సభ్యులు నిరయించారు

విజయవాడలో భాజపా ర్యాలీ

రా.వా.ప్రతినిధి ;విజయవాడ: విజయవాడలో భాజపా విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. గన్నవరంలో ప్రారంభమైన ర్యాలీ బెంజిసర్కిల్‌లోని జ్యోతిమహల్ వరకు జరిగింది.

టాప్-50 బ్యాంకుల్లో ఎస్‌బీఐ!

కోల్‌కతా: ఎస్‌బీఐ అనుబంధ బ్యాంకులు, భారతీయ మహిళా బ్యాంకు విలీనంతో భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రపంచంలోని టాప్-50 బ్యాంకుల్లో ఒకటిగా నిలిచింది. ఈ విలీనంతో ఎస్‌బీఐ డిపాజిట్లు రూ.26 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అడ్వాన్స్‌లు రూ.18.50 లక్షల కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ట్రావెన్‌కోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ బ్యాంకులు ఏప్రిల్ 1 నుంచి ఎస్‌బీఐలో అధికారికంగా విలీనమయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా ఎస్‌బీఐ వినియోగదారుల సంఖ్య రూ.37 కోట్లకు చేరుకుంది. అలాగే 24 వేల బ్రాంచ్‌లు, 59వేల ఏటీఎంలు కలిగి ఉం

రామచరణ్‌తేజ్ జన్మదినోత్సవేడుకలు

రా.వా.ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ : మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్‌తేజ్ జన్మదినోత్సవ వేడుకలు అమలాపురం వెంకటరమణ థియేటర్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు నల్లా చిట్టిబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రామ్‌చరణ్ పట్టణ ఫ్యాన్స్ అధ్యక్షుడు రేకపల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పట్టణ సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జన్మదినోత్సవ కేక్ కటిచేశారు. ఈ సందర్భంగా మెగా ఫ్యామిలీ అభిమానుల సేవా కార్యక్రమాలను సిఐ కొనియాడారు. ఈ వేడుకల్లో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు ఏడిద శ్రీను, కోనసీమ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లా నాయుడు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్ అధ్యక్షుడు ఆర్డిఎస్.ప్రసాద్, థియేటర్ యాజమాన్యం కుచ్చర్లపాటి సూరిబాబుతో మహేష్, అభిమాన సంగాల ప్రతినిధులు పాటు పిండి రాజా, యర్రా నాగబాబు, ముద్రగడ దొరబాబు, నల్లా చిన్నా, ఆర్‌కె.నాయుడు, ఎస్.కిరణ్, నల్లా మల్లిబాబు, గంధం శ్రీను, రేకపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో ఆరు బ్యాంకుల విలీనం

- ప్రపంచ టాప్ 50 బ్యాంకుల్లో చోటు
- ఎస్‌బీబీజే,ఎస్‌బీఎం,ఎస్‌బీపీ,
- ఎస్‌బీటీ,బీఎంబీ ఇక లేవు

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకులో ఐదు అనుబంధ బ్యాంకులు, భారతీయ మహిళా బ్యాంకు (బీఎంబీ) శనివారంనాడు విలీనమయ్యాయి. దీనితో ప్రపంచంలోని 50 అగ్రబ్యాంకులలో ఎస్‌బీఐ చోటుసంపాదించింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్(ఎస్‌బీబీజే),స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీహెచ్),స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూర్(ఎస్‌బీఎం),స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా (ఎస్‌బిపీ),స్టేట్ బ్యాంకు ఆఫ్ ట్రావన్‌కుమార్ (ఎస్‌బీటీ)లతో పాటు భారతీయ మహిళా బ్యాంకు (బీఎంబీ) నేటి నుంచి ఎస్‌బీఐలో విలీనమైపోయాయని ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో బ్యాంకు తెలిపింది. " ఈ ఆరు బ్యాంకుల మెగా విలీనంతో,ఎస్‌బీఐ తన సామర్థాన్ని మరింత ప్రదర్శిస్తుంది." అని ఆ ప్రకటన వెల్లడించింది. ఈ విలీది.

రాయపూడిలో పోలియోకార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది , అంగన్‌వాడి , ఆశవర్కర్లు పాల్గొన్నారు

శ్రీవేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవాలు

రా.వా.ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ : అమలాపురం మహిపాల వీధిలో వేంచేసియున్న భూసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కర్రి రామస్వామి(దత్తుడు), ఈవో వివివిఎస్ఎన్.మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు రేపాక సత్యనారాయణమూర్తి, బసవా సింహాద్రి, ఆచంట మూలాస్వామి, సంగినీడి గణేశ్వరరావు, తోట విశ్వేశ్వరరావు, కుంచే వెంకన్నబాబు, తిక్కిరెడ్డి సురేష్‌కుమార్,పెద్దింటివెంకటసత్యనారాయణాచార్యలు, పేరూరి విజయలక్ష్మిలు తెలిపారు. కల్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని 3వ తేది సోమవారం 9.14 గంటలకు శ్రీస్వామివారిని పెండ్లి కుమారుడిని, అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగాను చేయుట. 5వ తేది బుధవారం 4.32 గంటలకు కర్రి రఘునాథ్-అంబిక, కర్రి వివివిఎస్ఎన్ మూర్తి(బాబు)-సుధీర దంపతులచే వారి ఇంటి వద్ద ఎదురు సన్నాహం. కర్రి పద్మనాభనాయుడు (ఏసుబాబు)-దేవకీదేవి, నల్లా బాబ్జి-అమ్మాజీ దంపతులచే తలంబ్రాల ముత్యాలు సమర్పించ బడును. 1 కేజీ మంచి ముత్యాలను అమలాపురంకు చెందిన ఒక భక్తుడు, రావులపాలెం మన్యం మెడికల్ మన్యం సుబ్రహ్మణ్యేశరరావులచే 1కేజీ మంచి ముత్యాల సమర్పించబడును. 6వతేది గురువారం ఉదయం 9.32 గంటలకు ఆశ్లేష నక్షత్ర వృభష లగ్నమందు తోరం సూర్యభాస్కరరావు కుమారుడు తోరం రాము-అంతర్వేది దేవీ, చిరంజీవులు అమరదీప్తి, విజయదుర్గలచే స్వామివారి కల్యాణం జరుగును. అదేరోజు దత్తసాయి చిల్డ్రన్స్ కూచిపూడి మరియు వెస్ట్రన్ డ్యాన్స్, కళాక్షేత్రం అమలాపురం వారిచే కుచిపూడి నృత్యప్రదర్శన, రాత్రి 8.52 గంటలకు గరుడ వాహన గ్రామోత్సవం జరుగును. 7వ తేది శుక్రవారం తీర్థము, మధ్యహ్నం 3.55 గంటలకు రథోత్సం జరుగును. 8వ తేది రాత్రి పొన్న వాహన గ్రామోత్సవం, 9వ తేది శేషవాహనంపై తెప్పోత్సవం, రాత్రి అశ్వగంధర్వ వాహన గ్రామోత్సవం, 10వ తేది హనుమంత వాహన గ్రామోత్సవం, 11వ తేది పూర్ణాహుతి, చక్రస్నానం, 12వ తేదిన తిరుమంజన సేవ, బుక్కా ఉత్సవం, అదేరోజు రాత్రి కర్రి రామస్వామి(రాంబాబు)-లక్ష్మీ దంపతులచే స్వామివారికి ఉయ్యాల సేవోత్సవం, రాత్రి 9.32 గంటలకు తిక్కిరెడ్డి కృష్ణారావు-సత్యవతి దంపతులచే పుష్పాలంకరణ, పుష్పయాగోత్సవం జరుగును. ఓంవెంకటేశ్వరా జనరల్ మర్చంట్స్ అధినేత రేపాక సత్యనారాయణమూర్తి అండ్ సన్స్‌వారిచే శ్రీవేంకటేశ్వరస్వామివారు, శ్రీలక్ష్మీ గణపతిస్వామివారు, శ్రీవైష్ణవి కనకదుర్గ అమ్మవారి ఆలయం, రథమునకు పుష్పాలంకరణ, కల్యాణం రోజున ప్రసాదం దాతలుగా తిక్కిరెడ్డి కృష్ణారావు సన్స్‌వారిచే స్వీటు ప్రసాదం పంపిణీ, కట్టమూరి నర్సిపండు బ్రదర్స్‌చే సుగంధ పరిమళాలతో స్వాగతాంజలి, రవి బుక్ సెంటర్ వారిచే గోవింద నామాల కార్డుల వితరణ జరుగును. స్వామివారి కల్యాణ మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు, భక్తుల విరాళాలతో దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద

వితరణ జరుగును. తీర్థంరోజు దాతలచే స్వీటు, పులిహోర, ఉచిత భోజన వసతి, కాశీతాళ్లు పంపిణీ చేయబడును.

శ్రీశ్రీశ్రీ పాళ్ళమ్మ అమ్మవారి జాతర

రా.వా.ప్రతినిధి, కోనసీమ-జిఎన్.రావ్ : కోనసీమ పరిధి రాజోలు నియోజకవర్గం ఈదరాడ గ్రామంలో కొలువుతీరియున్న శ్రీశ్రీశ్రీ పాళ్ళమ్మ అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 17వ తేది వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యెరుబండి పుండరీకాక్షుడు తెలిపారు. గ్రామంలో వంద సంవత్సరాల క్రితం శ్రీశ్రీశ్రీ పాళ్ళమ్మ అమ్మవారి ఆలయం నిర్మించగా 35 సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ పునరుద్ధరణ చేశారు. శ్రీశ్రీశ్రీ పాళ్ళమ్మ తల్లి ఆలయం అప్పటి భూస్వామి యెరుబండి రంగప్రసాదరావు నిర్మించినట్లు గ్రామస్తుల కథనం. ఈ మహోత్సవాలు పురస్కరించుకుని ఉగాది అమావాస్య రోజున అమ్మవారిని నిలబెడతారు. జాతర వరకూ ప్రతిరోజూ గ్రామ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ మహోత్సవాలు పురస్కరించుకుని 14వ తేదిన అమ్మవారి జాతర, 15న ఆలయం వద్ద అమ్మవారి తీర్థం నిర్వహిస్తారు. ఈ తీర్థం మూడు రోజులపాటు జరుగుతుంది. 15 నుండి 17వ తేది వరకూ రాత్రి సమయంలో నాటక ప్రదర్శనలు, మ్యూజికల్ నైట్లు ఏర్పాటుచేస్తారు. జాతర రోజున అమ్మవారి ఊరేగింపును భారీ ఎత్తున నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో పెద్దఎత్తున బాణాసంచా కాల్పులు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

అజ్మీర్ రైలుకు పచ్చజెండా ఊపిన ఎంపి కొనకళ్ళ

రా.వా.ప్రతినిధి,మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు : మచిలీపట్నం అజ్మీర్ రైలుకు బందరు పార్లమెంట్ సభ్యులు, ప్యానల్ స్పీకర్ కొనకళ్ళ నారాయణరావు శుక్రవారం ఉదయం 10.40 గంటలకు మచిలీపట్నం రైల్వే స్టేషన్‌లో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపి మాట్లాడుతూ భారతదేశంలోని ముస్లీంలకు పవిత్ర ప్రదేశం అజ్మీర్ యాత్రకు ఈ ప్రాంత ముస్లీంల సౌకర్యార్థం గత 8 సంవత్సరాలుగా మచిలీపట్నం నుండి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తున్నట్లు ఇందుకు రైల్వే అధికారుల సహకారం ఎంతో ఉందని అన్నారు. ఈ ప్రాంతం నుండి ప్రతి ఏడాది 2వేల మంది ముస్లీంలు అజ్మీర్ సందర్శిస్తారని తాము కూడా స్వయంగా చాలా సార్లు అజ్మీర్ సందర్శించినట్లు తెలిపారు. ఈ ప్రాంత రైల్వే అభివృద్ధి పనులు ఎంపి వివరిస్తూ మచిలీపట్నం-విజయవాడ డబ్లింగ్ విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయని, రెండేళ్ళ వ్వపదిలో ఈ లైన్ పూర్తి కాగలదని తద్వారా విజయవాడకు 40 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చని అన్నారు.

బందరు పోర్టుకు ప్రత్యేక రైలు మార్గం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించారని తెలిపారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం 2 కోట్ల రూ..లు ఖర్చు చేస్తున్నట్లు 18బోగీలు ఆగడానికి, వాటర్ నింపడానికి రైలు సర్వీసింగ్‌కు అదనపు సౌరర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.2019 నాటికి మచిలీపట్నం- రేపల్లె రైల్వే లైన్ నిర్మాణ పనులు ప్రారంభం కాగలవని అన్నారు. మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్ కలిపితే విశాఖపట్నం నుండి చెన్నై వరకు కోస్తా రైల్వేలైన్ సంపూర్ణం అవుతుందన్నారు. ఈ లైన్ కోసం సర్వే కూడా చేసినట్లు తెలిపారు. అజ్మీర్‌లో కజమోయినుద్దీన్ చిస్టీ వారి ఉరుసు సంధర్భంగా ఎంపి కొనకళ్ళ నారాయణరావు ప్రత్యేక చాధర్ సమర్పించారు.మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ అజ్మీర్ ఎంతో పవిత్ర స్థలం అని ప్రతి ఏడాది అజ్మీర్ సందర్శించేందుకు ఈ ప్రాంత ముస్లీం సోదరుల విజ్ఞప్తి మేరకు అజ్మీర్ ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తున్న పార్టమెంటు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు, పార్టీ నాయకులు ఇలియాస్ పాషా, సయ్యద్ ఖాజ, అమ్మీర్‌బాబా, షాజహాన్, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో మెడికల్ కాలీజీ నిర్మాణానికి విజ్ఞప్తి

రా.వా.మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు. : బ్రిటీష్ వారి కాలమున విద్యాపరముగా అభివృద్ధి చెందినందున బ్రిటీష్ వారు కృష్ణాజిల్లా ముఖ్యపట్టణముగా మచిలీపట్నంను గుర్తించి ఇచ్చటనుండే జిల్లా పరిపాలన చేసెడివారు కాని స్వతంత్ర్యం వచ్చిన పిదప జిల్లా ముఖ్య కేంద్రముగా వుంచి ఎటివంటి అభివృద్ధి కనపరచలేదు. స్వాతంత్ర్యము రాక పూర్వము అనేక జిల్లాల నుండి ఎందరో విద్యావంతులై ఉన్నత స్థాయిలో వున్ననూ మచిలీపట్నం గురించి పట్టించుకొనక విద్యాపరంగా సదుపాయాలు వున్ననూ నేటివరకు వెనుకపడియున్నది. రాష్ట్ర విభజన జరిగినను ఇప్పటివరకు ఎటువంటి

కాలేజీలు మచిలీపట్నం లో నిర్మించలేదు. కావున ఇప్పటికైన ప్రజలు కోర్కె మేర ఒక మెడికల్ కాలేజీ నిర్మాణం కోస్తా తీరములో 25 మండలములలో విద్యార్థినీ, విద్యార్థులు దూర ప్రాంతములకు వెళ్ళి చదువుకోనుట ఆర్థికభారము అగుట వలన తల్లిదండ్రులు ఖర్చు భరించలేక మెడిసిన్ చదివించుట లేదు. కావున మెడికల్ విద్య దేశమునకు ఎంతో అవసరం కావున గ్రామీణప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు అందుబాటులో వుండుటకు ప్రజల కోర్కె మేర జిల్లా ముఖ్యపట్నం అయిన మచిలీపట్నంలో ఒక మెడికల్ కాలీజిని నిర్మించవలసిందిగా కోస్తా తీర ప్రాంత 25 మండలాల ప్రజల తరపున విజయకృష్ణా జనజాగృతి సంస్థ కోరుచున్నది.

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి ఎవరికి !?

రా.వా.ప్రతినిధి,మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు : ఎంతోకాలంగా టిడిపి కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ బొల్లా వెంకన్న ఉన్నత పదవిలో చూడాలన్న కోరిక ఇప్పటికైనా తీరుతుందా? లేదా? అను నిత్యం టీడీపీ అభివృద్ధి కోసం కార్యకర్తలు ఉత్తేజపరుస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న బొల్లా వెంకన్న కృష్ణా జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పదవిని అప్పగించాలని గతంలో అనేకసార్లు స్థానిక ఎమ్మేల్యే, ఎంపీ, మంత్రి, సీఎం దృష్టికి అభిమానులు, కార్యకర్తలు తీసుకుని వెళ్ళడం విదితమే. అయితే జిల్లా సహకారం కేంద్ర బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేసిన ఈడ్పుగంటి వెంకట్రామయ్య ఆఖరి నిమిషంలో పాన్ బ్రోకర్ లైసెన్స్ కలిగి ఉన్నారన్న కారణంతో పక్కకు తప్పు కోవాల్సి వచ్చింది. అప్పటికే సహకార సంఘాల అధ్యక్షుడు ఎంపికలో ఈడ్పుగంటి సర్వశక్తులు ఒడ్డడంతో అధిష్టానం నుంచి సానుభూతి లభించింది. దీంతో వెంకన్నకు దక్కుతుందన్న చైర్మన్ గిరి ఈడ్పుగంటి వశమైంది. గత నెల మైలవరం నియోజకవర్గ పరిధిలోని జన చైతన్య యాత్రలో పాల్గొన్న ఈడ్పుగంటి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఖాళీని భర్తీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడింది. గతంలో దీనిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వెంకన్న తన అదష్టాన్ని మరోమారు పరీక్షించుకునే పనిలో పడ్డారు. యువనాయకుడైన నారా లోకేషను కలిసే పనిలో ఉన్నారు. హైకమాండ్ బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా వెంకన్నను నియమించినప్పటి ఆయన సంతృప్తి చెందినట్లు కనిపించలేదు. టీడీపీ స్థాపించినప్పటి నుంచి కృష్ణా జిల్లా తీరప్రాంతాల్లో క్రియాశీల సభ్యుడిగా కొనసాగుతున్నారు. 1965లో ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షుడిగా పని చేశారు. 1972లో జయప్రకాష్ నారాయణ పిలుపు మేరకు జనతాపార్టీలో చేరి కైకలూరు నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడిగా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు.1982లో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రత్యేకకార్యక్రమంలో నందమూరి తారకరామారావు సమక్షంలో వెంకన్న టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కృష్ణాజిల్లా పార్టీ ప్రథమ కార్యదర్శిగా 1983లో ఎన్నిక అయ్యారు. 1985నుంచి మూడు పర్యాయములు బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. బంటుమిల్లి ప్రజాపరిషత్‌కు జరిగిన 1986 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందారు. 1986-87లో కృష్ణా జిల్లా ఎన్నికల కమిటీ సభ్యుడిగా పనిచేశారు.1987-88లో విజయవాడ కనకదుర్గ దేవస్థానం ట్రస్టీ తాత్కాలిక అధ్యక్షునిగా వ్యవహరించారు. 1990లో కృష్ణాజిల్లా తెలుగు రైతు కార్యదర్శిగా, 1994లో బంటుమిల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2013లో తిరిగి కృష్ణాజిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. చంద్రబాబు నాయుడు పాదయాత్రలో ఉండి నియోజకవర్గ ప్రచార సమన్వయ కర్తగా, కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ పరిశీలకునిగా కూడా వెంకన్నకు పనిచేసిన అనుభవం ఉంది. టీడీపీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన అభ్యర్థిత్వాన్ని తప్పకుండా పరిశీలిస్తారన్న ఆత్మవిశ్వాసం వెంకన్నలో వ్యక్తమౌతోంది.

జర్నలిస్టుల హెల్త్ కార్డులు రెన్యూవల్ చేసుకోవాలి

రా.వా.మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు. : జర్నలిస్టుల హెల్త్ కార్డులు రెన్యూవల్ ఏప్రిల్ 30 లోపు చేసుకోవాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్‌జాప్) రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా హెల్త్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వారు సైతం ఈ వ్యవధి లోపు రూ.1250 సొమ్ముతో చలానా తీసి పంపవలెనని తెలిపారు. రెన్యువల్ చేయదలచిన వారు ఒరిజినల్ చలానా తో పాటు అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీని,జర్నలిస్ట్ కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఫోటోగ్రాఫ్, ఆధార్ కార్డ్‌తో సహా జతచేసి సమాచార శాఖ ఉప సంచాలకులకి గాని, జిల్లా పోర సంబంధాల శాఖాధికారికి గాని అందజేయాలన్నారు.

సత్యసాయి సేవా కార్యక్రమాలు

రా.వా.మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : సత్య సాయి సేవా సమితి, ఈడేపల్లిలో ఉగాది వేడుకలను మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బ్రహ్మశ్రీ పోతుకూచి ఆంజనేయశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం భగవాన్ సత్య సాయి బాబా వారి నామ సంకీర్తన చేశారు. అనంతరం జరిపిన సభలో చైర్మన్ మాట్లాడుతూ శ్రీ హేవళంబి నామ సంవత్సరం మన అందరికీ శుభం కలుగ చేయాలని ముఖ్యంగా భగవాన్ బాబా భోదనలను అనుసరిస్తున్న సాయి భక్తులకు ఈ సంవత్సరం బాబా అనుగ్రహంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయవలసిందిగా పిలుపునిస్తూ, నాటికీ-నేటికి కూడా సత్యసాయి సేవా సంస్థలు సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ సమాజ సేవ చేయుట అభినందించదగినది. భగవాన్ బాబా బాటలో నడుస్తూ కొత్త సంవత్సరం మరెన్నో సేవా కార్యక్రమాలు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం దిట్టకవి శ్రీనివాసాచార్యులు, పి.ఆంజనేయప్రసాద్, వి.కాళీ, కవిత, సహజా రాణి, భక్తులు పాల్గొన్నారు.

సి.హెచ్ రామస్వామి పదవీ విరమణ

రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు : కృష్ణాజిల్లా పోలీసు కార్యలయంలో జిల్లాలోని నాగాయలంక పోలిస్ స్టేషన్‌లో పని చేసి పదవీ విరమణ చేయబోతున్న సి.హెచ్. రామస్వామిని కృష్ణాజిల్లా పోలిస్ సూపరిండెంట్ జి.విజయకుమార్ పూలమాలలు, షాలువాతో సత్కరించారు. 31 సంవత్సరముల సర్వీసును పోలీసు శాఖకు అంకితం చేసి శాఖలోను, ప్రజల నుండి మంచి పేరు ప్రఖ్యాతలు పొందినారని పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవితం సాగించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి.డిఎస్‌పి. జయరాజు, ఏఆర్ డిఎస్‌పి. నారాయణరావు, ఆర్ఐ కృష్ణం రాజు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తాడి తాతారావు 68వ జయంతి

రా.వా.ప్రతినిధి-కోనసీమ జిఎన్.రావ్ : ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత తాడి తాతారావు 68వ జయంతిని ముమ్మిడివరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక లంక తల్లెమ్మ ఆలయం వద్ద తాడి తాతారావు అభిమానుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గోదశి నాగేశ్వరరావు, జగతా బాబ్జి, బోన ం సూర్యనారాయణలు మాట్లాడుతూ ఆయనను ఆదర్శంగా తీసుకుని పేదలకు అండగా నిలవాలన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొలకోటి సత్యనారాయణ, గణేశుల బ్రహ్మానందం, రాయపురెడ్డి జానకిరామయ్య, ఏడిద దొరబాబు, గొలకోటి సాయిబాబు, విళ్ళ గణపతి, చింతలపూడి నాగరాజు, విళ్ళ వీరాస్వామినాయుడు, వల్లపురెడ్డి వెంకన్న, బొర్రా విష్ణు, జగతా తాతాజీ మాదాల పెదబాబు, జంగారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సుబ్బాలమ్మ జాతర, తీర్థ మహోత్సవాలు

రా.వా.ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ : అమలాపురం పట్టణంలో గ్రామదేవతగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ సుబ్బాలమ్మవారి తీర్థ, జాతర మహోత్సవాలు 28, 29 తేదిల్లో ఘనంగా నిర్వహించారు. 28వ తేది మంగళవారం సుబ్బాలమ్మవారి జాతరను దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు నిర్వహించారు. 29న ఉగాది పర్వదినం పురస్కరించుకుని సుబ్బాలమ్మవారితో పాటు సుబ్బాలమ్మవారి సోదరీమణులైన శ్రీశ్రీశ్రీనూకాలమ్మ-రాజ్యలక్ష్మి అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధికారి బొక్కా వీరవెంకటేశ్వరరావులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

వీరేశ్వరుని హుండీ ఆదాయం రూ.4లక్షల 5వేల 539

రా.వా.ప్రతినిధి,కోనసీమ-జిఎన్.రావ్ : ఐ.పోలవరం మండలం మురమళ్ళ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ హుండీల ఆదాయం 85రోజుకు రూ.4లక్షల 5వేల 539 వచ్చినట్లు ఆలయ ఈవో బళ్ల నీలకంఠం తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపన బాబు, సభ్యులు గ్రంథి రామలింగేశ్వరరావు, కాళే సహదేవుడు, రమణాతి శ్రీనివాస్, సూపరింటెండెంట్ కఠారి శ్రీనివాసరాజు, ఆలయ సిబ్బంది జగతా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

రా.వా. ప్రతినిధి, కోనసీమ-జిఎన్.రావ్ : ముమ్మిడివరం కొండాలమ్మవారి చింత వద్ద కొలువుతీరియున్న కొండాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు మార్చి నెల 29 నుండి ప్రారంభమై ఏప్రిల్ 6వ తేది వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పెట్టా శివ తెలిపారు. ప్రతి ఏడాది అమ్మవారి జాతర మహోత్సవాలను ఉగాది రోజున ప్రారంభమై ఏడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పురస్కరించుకుని అమ్మవారి ఆలయం వద్ద శ్రీ ఉమాసూరేశ్వర భక్త మండలిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 4న నగర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు, గరగ నృత్యాలు, బ్యాండ్‌మేళాలు, దప్పు వాయిద్యాలు, బాణాసంచా కాల్పులతో జరుగుతుంది. 6న అమ్మవారి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటుచేసినట్లు ఈ అన్నసమారాధన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

జామతో ఆరోగ్యం

ఇది జుట్టుకి కూడా మంచి పోషణని అందిస్తుందనే విషయం తెలుసా, అవును, ఈ విషయం చాలా పరిశోదనల్లోనూ తేలింది. ఆరోగ్యానికి జామకాయ ఎంత గొప్ప మేలు చేస్తుందో జుట్టుకీ అదే స్థాయిలో మంచి చేస్తుంది. జుట్టు రాలుటకు నూటికి నూరుశాతం అరికట్టడమే కాదు వెంట్రుకల ఎదుగుదలకు, కుదుళ్ళ నుంచి గట్టి పడేందుకూ దోహదపడుతుంది. అందుకే మీరు ఉపయోగించి చూడండి. ఎంత మంచి ఫలాతాలు ఉంటాయో మీకే తెలుస్తుంది. జామకాయ గుజ్జు, జామ ఆకులు రెండింటినీ ఇతర పదార్థాలతో కలిసి మంచి హెయిర్ ప్యాక్‌లుగా తయారు చేయవచ్చు. అవి.....

జామకాయ ఆరోగ్యానికి మంచిదని మన అందరికీ తెలుసు,

- గుప్పెడు జామ ఆకులను తీసుకుని ఎండలో బాగా ఎండబెట్టండి. వీటిని పొడిలాగా చేసి ఉంచుకోవాలి. ఈ జామాకుల పొడి, శీకాయ పొడిని సమాన మోతాదులో తీసుకుని అందులో 10 చుక్కల బాదం నూనె వేయాలి. ఇందులో కొంచెం నీరు కలిపి బాగా మెత్తగా ముద్దలాగా చేయాలి. దీనిని తలకు బాగా పట్టించి 40 నిముషాలు ఉంచి కడిగేయాలి. జుట్టు రాలే సమస్యను అధిగమించేందుకు వారానికి ఒకసారి ఈ ప్యాక్‌ని వేసకుంటే సరి.
- కప్పు కొబ్బరిపాలల్లో టేబుల్‌స్పూన్ ఎండిన జామ ఆకుల పొడిని కలపాలి. ఇందులో దూది ముంచి తలకు రాయాలి. బాగా రాసిన తర్వాత మర్దనా చేయాలి. గంట తర్వాత షాంపూ చేసుకోవాలి. ఈ ప్యాక్ జుట్ట రాలడాన్ని బాగా అరికడుతుంది.
- జామకాయను ఎక్కువగా తింటే అన్ని రకాల కీలకమైన మినరల్స్,విటమిన్లు నేరుగా రక్తంలోకి చేరతాయి. తద్వారా మొత్తంగా ఆరోగ్యం,అందం కూడా చేకూరుతుంది. జామకాయ చేకూర్చే అద్భుతమైన ఫలితాలు ఏమిటో తెలుసుకున్నారుగా.ఇక విరివిగా తినండి. అందం కోసమూ, జుట్టు సంరక్షణ కోసం హెయిర్ ప్యాక్‌లుగా ఉపయోగించండి.
- పండిన అవకాడో,జామ గుజ్జుని తీసుకుని మెత్తగా పేస్టులా చేసి అందులో టేబుల్‌స్పూన్ రోజ్‌మెరీ అయిల్ కలపండి. వీటన్నింటినీ బాగా కలిపి జుట్టకి పట్టించి బాగా మర్ధనా చేయాలి. గంట తర్వాత తలస్నానం చేయాలి.

కొబ్బరి నీళ్లు తాగండి !

ఎండలు ముదురుతున్నాయి. ఇక అస్తమానూ దాహం వేస్తూ ఉంటుంది. నోరు పొడారిపోతుంటుంది. వేసవి తాపం ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ఇబ్బందులేవీ లేకుండా ఉండాలంటే కొబ్బరినీళ్ళు తాగడం ప్రారంభించడి. దీనిని రోజూ తీసుకుంటే డీ హైడ్రేషన్ సమస్యే ఉడదు. అధిక శ్రమ, చెమట కారణంగా కొంచెం అలసట అనిపించినా నిముషాల్లో శక్తిని ఇస్తుంది. కొబ్బరినీళ్ళల్లో చాలా పోషకాలు ఉన్నాయి. అవేమిటంటే ....

దాహం తీర్చుకునేందుకు ఇతర ద్రావాణాలన్నింటి కంటే కొబ్బరినీళ్ళే అత్యుత్తమమైనవి. ఇందులో 95 శాతం నీరే ఉంటుంది. మామూలు నీళ్ళు మాదిరిగానే శరీరానికి కావలసిన నీటి శాతాన్ని అందిస్తుంది.

ఇందులో ఉండే కేలరీలూ తక్కువే. 240 గ్రాములు నీళ్ళల్లో 42 కేలరీలు మాత్రమే ఉంటాయి. షుగర్ ఎక్కువగా ఉండే కూల్ డ్రింకులు, ఇతర డ్రింకులతో పోలీస్తే ఇది చాలాచాలా ఆరోగ్యకరమైనది. కూల్‌డ్రింక్‌ల కారణంగా బరువు పెరుగుతారు. పైగా ఇవి దాహాన్ని ఏ మాత్రం తీర్చవు. కొబ్బరినీళ్ళు అలా కాదు. దాహాన్నీ తగ్గిస్తాయి. బరువు పెరగకుండా చూస్తాయి.

మెదుడు ,నరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి అవసరమైన పొటాషియం కొబ్బరినీళ్ళల్లో ఉంది. మనకు రోజువారీ కావలసిన 13 శాతం పొటాషియంను కొబ్బరినీళ్ళ ద్వారా అందుకోవచ్చు. తద్వారా వేసవి వేడి వల్ల మెదడు, నరాలు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు.

మన ఆహారంలో మనం తీసుకోవలసిన మరో ముఖమూన ఖనిజం మెగ్నీషియం. ప్రస్తుతం కేవలం 32 శాతం మంది మాత్రమే వారికి కావలసినంత మెగ్నీషియంను తీసుకుంటున్నారు. శరీరంలో మెగ్నీషియం తగ్గితే శక్తి బాగా తగ్గిపోతుంది. ఆస్తమా, డయాబెటీస్, ఆస్టియోపోరోసిస్ లాంటి తీవ్రమైన అనారోగ్యాలకూ దారితీస్తుంది. ఇంత ముఖ్యమైన మెగ్నీషియం మనకు కొబ్బరినీళ్లల్లో దొరకుతుంది.మనకు రోజువారీ కావలసిన 14 శాతం

మెగ్నీషియంను ఇది అందిస్తుంది.మన శరీరానికి కావలసిన మరో అతిముఖ్యమైన ఖనిజం కాపర్‌ను కూడా కొబ్బరినీళ్ళు అందిస్తాయి. కాపర్ లోపిస్తే మెషీన్ ఆగిపోయినట్లుగానే మన శరీరంలోని భాగాలు, ఇతర జీవక్రియలు కూడా నిలిచిపోతాయి. మనకు నిత్యం కావలసిన 11 శాతం కాపర్‌ని ఈ కొబ్బరినీళ్ళు అందజేస్తాయి.

కేన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకునే సైటోకినిన్స్ కూడా కొబ్బరినీళ్ళల్లో ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో వమస్సు పైబడిన లక్షణాలనూ బయటకు కనిపించకుండా చేస్తాయి. కొబ్బరినీళ్ళు.

కొబ్బరినీళ్ళల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగానే ఉన్నాయి. ఇవి మన శరీరం చెడు బాక్టీరియా బారిన పడకుండా చేస్తాయి. ఇన్ని రకాలుగా మేలు చేసే కొబ్బరినీళ్ళు అన్ని కాలాల్లోనూ తీసుకొవచ్చు. మిగతా కాలాలతో పోలిస్తే వేసవి కాలంలో ఇవి మనిషికి మరింత మేలు చేస్తాయి. అందుకే ఎండలు ముదరకముందే కొబ్బరి నీళ్ళు తీసుకోవడం ప్రారంభించండి. డీహైడ్రేషన్ బారిన పడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అనాగోగ్యం పాలయ్యాక ఆసుపత్రులకు బడ్డులు పోసేకంటే రోజూ ఒక కొబ్బరి బొండాం నీళ్ళు తాగడం అత్యుత్తమం అనే విషయాన్ని గ్రహించండి.

'జన్మభూమి'కే 'ఉపాధి' పోస్టుల భర్తీ

రా.వా.ప్రతినిధి ; (అమరావతి) :రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,330 ఉపాధి హామీ పథకం ఫీల్డు అసిస్టెంట్, జూనియర్ మేట్‌పోస్టుల భర్తీ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కమిటీలకే అప్పగించింది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి. రామాంజనేయులు. ఇటీవల జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలుకు గ్రామాల్లో 13,104 మంది ఫీల్డు అసిస్టెంట్లు, సీనియర్, జూనియర్ మేట్లు పనిచేయాల్సి ఉండగా... ప్రస్తుతం 10,774 మంది మాత్రమే పనిచేస్తున్నారు. పోస్టు ఖాళీ ఉన్నచోట సంబంధిత గ్రామంలో జన్మభూమి కమిటీ ముగ్గురు పేర్లను ప్రతిపాదిస్తే, అందులో ఒకరిని అధికారులు తప్పనిసరిగా నియమించాలని ప్రభుత్వం 2015 మార్చి నెలలోనే ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే.

500 స్టేషన్లలో ఉచిత వైఫై

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో 500 ఉచిత వైఫై హాట్‌స్పాట్‌లను నెలకొల్పనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. వీటి సాయంతో ఈ –కామర్స్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ –టికెట్ బుకింగ్, మొబైల్, డీటీహెచ్ డీ,టీహెచ్ రీచార్జ్ వంటి సేవలను పొందవచ్చుని రైల్వే వర్గాలు స్పష్టం చేశాయి. 'రైల్‌వైర్ సాథీ' పేరుతో ప్రారంభించనున్న ఈ పథకంలో ఉచిత వైఫై కేంద్రాల ఏర్పాటుతో పాటు గ్రామీణ యువతకు ఉద్యోగాలు కల్పించనున్నారు. రైల్వే టెలికం విభాగం 'రైల్‌టెల్' ఈ పథకాన్ని అమలుపర్చనుంది. ఈ సేవలు మే నెలకల్లా ప్రారంభమవుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు, ముఖ్యంగా మహిళలకు ఈ పథకం ద్వారా వైఫై హాట్ స్పాట్ కేంద్రాల ఏర్పాటుపై శిక్షణ ఇవ్వనున్నారు.

10 రైల్వేస్టేషన్లలో డిజిటల్ సేవలు

కార్పొరేషన్ : దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 10 రైల్వేస్టేషన్లలో వంద శాతం క్యాష్‌లెస్ లావాదేవీలకు అనుమతించినట్లు రైల్వే గుంటూరు డివిజనల్ అడిషనల్ మేనేజరు వీఎన్ అంబాడి తెలిపారు త్వరలో డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు హైదరాబాదులో కేంద్ర రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభాకర్ ప్రభు తెలిపినట్లు చెప్పారు గుంటూరు రైల్వేస్టేషన్‌లోని వీఐపి బంగళాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు రైల్వేస్టేషన్‌లోనూ డిజిటల్ పే (నగదు రహిత లావాదేవీలు) జరిపేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైల్వే విరిమోగదారులు తమ డెబిట్ లేక క్రెడిట్ కార్డులు మొబైల్ ద్వారా కాగితం రహిత టికెట్లు డిజిటల్ వాలెట్స్ ద్వారా లావాదువీలు జరుపుకోవచ్చన్నారు. ప్రతి టికెట్ కౌంటర్ పార్శిల్ కార్యాలయం క్లాక్ రూం, పుడ్‌కోర్టు పార్కింగు రిటైరింగు రూం. ప్రీపెయిడ్ ఏసీ వెయింటిగ్ టదులు టీ స్టాల్స్ ఫ్రూట్స్ జ్యూస్ స్టాల్స్ కేటరింగు యూనిట్లు బుక్‌స్టాల్స్ డైరి పార్లర్ వద్ద పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. సమావేశంలో సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ కె. ఉమామహేశ్వరరావు, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ఇతరులను బయటికి పంపండి

ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి

రా.వా ప్రతినిధి– గుంటూరు: విశాఖపట్నంలో ఉన్న ఆంధ్రాయూనివర్సిటీలో జరుగుతున్న అరాచకాలను తక్షణమే నియంత్రించాలని ఎమ్మేల్సీ ఎంవీవీఎస్ మూర్తి కోరారు. రాష్ట్రశాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ వసతిగృహంలో నాన్‌బోర్డర్స్ (ఇతర) ఎలా వసతి పొందుతున్నారని ప్రశ్నించారు. పైగా విద్యార్థులకు గంజాయి వంటి మత్తుపదార్థాలను సరఫరా చేసేవారి పై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. ఒక విషసంస్కృతి యూనివర్సిలను రాజ్యమేలుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిమాండు చేశారు. దీనికి రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు బదులిస్తూ ఆంధ్రాయూనివర్సిటీలో నాన్‌బోర్డర్స్ (ఇతర) ఉండకూడదనే ఆదేశాలు ఇచ్చామన్నారు. పైగా త్వరలో సీసీ కెమేరాలు పెడుతున్నామన్నారు దీని ద్వారా నిరంతరం పర్యవేక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి ఎక్కవ నుంచి సప్లయి అవుతుందో తెలుసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. గంజాయి సరఫరా చేసే వారిని అరెస్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు.

అగ్రిగోల్డ్ కేసుల్లో కీలక నిందితుల అరెస్ట్

అగ్రిగోల్డ్ నిందితులు శ్రీనివాసరావు, రామ్మోహనరావులను (మధ్యలో చారల చొక్కాలు ధరించిన వ్యక్తులు) కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు

ఏలూరు : అగ్రిగోల్డ్ కేసులకు సంబంధించి మరో ఇద్దరు కీలక నిందితులను సీఐడీ పోలీసు అరెస్ట్ చేసి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని జిల్లా కోర్టులో హాజరుపరిచారు. న్యాయ మూర్తి వారికి 15 రోజుల రిమాండ్ నిధించగా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సీఐడీ అదనపు ఎస్పీ హరికృష్ణ విలేకరులతో మాట్లాడారు. సందర్భంగా సీఐడీ అదనపు ఎస్పీ హరికృష్ణ విలేకరులతో మాట్లాడారు అగ్రిగోల్డ్ కేసులకు సంబంధించి ఆ సంస్థ డైరెక్టర్లగా ఉన్న విజయవాడకు చెందిన సవడం శ్రీనివాసు, విశాఖకు చెందిన దొప్పా రామ్మోహనరావులను విజయవాడలో అరెస్ట్ చేశామన్నారు. వీరిద్దరూ అగ్రిగోల్డ్ సంస్థను స్థాపించిననాటి నుంచి డైరెక్టర్లుగా పనిచేశారన్నారు. వీరిని విచారించగా... బినామీ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి.. రాజకీయ నాయకులతో సబంధాలు తదితర విషయాలు చెప్పారన్నారు.

ఇగ్నోలో నైపుణ్యాధారిత కోర్సులు

ఎస్.సీ, ఎస్.టీలకు పూర్తి ఫీజు రాచితీ ఇగ్నో రిజనల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ .వేణుగోపాలరెడ్డి

రా.వా.ప్రతినిధి–విజయవాడ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ద్వారా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు తెలుగులో వార్షిక పరీక్షలు రాసే అవకాశాన్ని ఈ ఏడాది డిసెంబరు నుండి కల్పించనున్నట్లు ఇగ్నో రీజినల్ సర్వీసెస్ డైరెక్టర్ వి.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్లమో, సర్టిఫికెట్ కోర్సులకు ఈ అవకాశం ఉందన్నారు. దేశావ్యాప్తంగా ఇగ్నోకు 67 ప్రాంతీయ కేంద్రాలు ఉండగా, కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే మూడు కేంద్రాలు ఉన్నాయని, మరే ఇతర రాష్ట్రానికి ఈ ఘనత దక్కలేదని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో కలిపి తమ విశ్వవిద్యాలయంలో ఆరువేల మంది విద్యార్థులు 200 రకాల కోర్సులు అభ్యసిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నైపుణ్యాధారిత శిక్షణలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య, పశుపోషణ ,నీటి యాజమాన్య నిర్వహణ, వ్యాపార నైపుణ్యాలు, సమాచార ప్రసార, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు వంటి 21 నైపుణ్యాధారిత కోర్సులను తమ సంస్థ అందిస్తోందని, ఈ కోర్సులు పూర్తిగా ఉద్యోగభద్రత కలిగి ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు బి.ఎ,బికాం.బి.ఎస్‌సి, కోర్సులు చేసేందుకు పూర్తిగా ఫీజు రాయితీ కల్పిస్తున్నామన్నారు. స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ డైరెక్టర్ డాక్టర్ సలూజ మాట్లాడుతూ జైళ్లలో కూడా ఇగ్నో ప్రత్యేక అధ్యయన కేంద్రాలు ప్రారంభించిందని, తద్వారా సమాజంలోని ప్రతి వ్యక్తి విద్యపరంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తోందన్నారు.

దారిద్ర్యరేఖకు దిగువను ఉన్నవారికి ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తోందన్నారు. ఇగ్నో రీజినల్ డైరెక్టర్ డి,ఆర్ శర్మ మాట్లాడుతూ డిజిటలైజేషన్ దిశగా ఇగ్నో అభ్యర్థులే ఆన్‌లైన్ ద్వారా పూర్తిచేయవచ్చని, ఇగ్నో స్టడీమెటిరియల్‌ను ఇంటర్నెట్ ద్వారా అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో ఇగ్నో అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ బి. ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

భూములు లాక్కోనున్న ప్రభుత్వం

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ముసాయిదా బిల్లుకు చట్టరూపం !

రా.వా.ప్రతినిధి ;(అమరావతి) : రాష్ట్రంలో రైతుల నుంచి అత్యంత సులభంగా భూములు లాక్కుని, ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. పబ్లిక్ – ప్రైవేట్ భ్యాగాస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులకు అవసరమైన భూములను కూడా రైతుల సులభంగా నుంచి తీసుకోనుంది. ఇందుకు అనుగుణంగా కూడా భూసేకర చట్టం – 2013కు గతంలో జరిగిన కేబినెట్‌లోనే సవరణలె చేస్తూ ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలిపింది. ఆ ఆర్డినెన్స్‌ను కేంద్రం ఆమోదానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటిదాకా ఆర్డినెన్స్‌కు కేంద్రం ఆమోదం తెలపలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే కేంద్ర భూసేకరణ చట్టానికి సవరణలు చేస్తూ, ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టడంతోపాటు చట్టరూపం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వ చట్టం ప్రకారం .. భూమిని సేకరించాలంటే సామాజిక ప్రభావ అంచనా సర్వే నిర్వహించాలి. 80 శాతం అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలకు ఉండాలి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలకు మంగళం పాడుతోంది. ఇందుకు అనుగుణంగా కేంద్ర భూ సేకరణ చట్టంలో సవరణలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 'రైట్ టు ఫెయిర్ కాంపన్సేషన్ అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ ఇన్ ల్యాండ్ అక్విజిషన్, రీహబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ బిల్ – 2017' ను రూపొందించింది.



కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ప్రధానమైన ప్రాజెక్టులకు అవసరమైన భూమిని త్వరగా సేకరించాలంటే చట్టంలో సవరణలు తీసుకురావాల్సి ఉందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. పీపీపీ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణకు నిబంధనల నుంచి బినహాయింపు ఇస్తూ సవరణలు చేస్తున్నారు. విద్యుదీకరణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పేదల గృహ నిర్మాణాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పారిశ్రామిక కారిడార్‌ల కోసం రహదారుల నిర్మాణం తదితర అవసరాలకు భూమిని సేకరించాలంటే సామాజిక ప్రభావ అంచనా సర్వే, 80 శాతం భూ యజమానుల అంగీకారం అవసరం లేదంటూ సవరణలు చేశారు. ప్రజా ప్రయోజనాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టుల భూ సేకరణకు సామాజిక ప్రభావ అంచనా, 80 శాతం భూ యజమానుల అంగీకారం అవసరం లేదని పేర్కొన్నారు. కేంద్ర భూ సేకరణ చట్టంతో సంబంధం లేకుండా జిల్లా కలెక్టర్లు భూ ఆమోదంతో ధర నిర్ణయించేందుకు వీలుగా బిల్లు రూపొందించారు.

వామ్మో .. ఎండలు ..

కర్నూలు : మార్చి నెలలోనే మండిపోతున్న సూర్య ప్రతాపానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. రాష్ట్రంలోని అత్యంత అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే గుంటూరు జిల్లా రెంటచింతల్లో ఏప్రిల్ రాకుండానే ఉష్ణోగ్రత 42.2 డిగ్రీలకు చేరుకుంది. అలాగే, కర్నూలు జిల్లాలో కూడా 42 డిగ్రీలకు చేరుకోవడంతో ఈ ఏడు ఉష్ణోగ్రతలు ముండిపోతాయని జనం భయపడుతున్నారు. ఈ రెండు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రత అధికంగానే నమోదువుతోంది. ఉదయం 10గంటల నుండే ఉష్ణోగ్రత పెరగడంతో మధ్యాహ్నం 11.30 నుండి బయటకు రావాలంటేనే భయాందోళనకు



గురవుతున్నారు. వేసవి తాకిడికి వృద్ధులు, చిన్నపిల్లలు విలవిల లాడుతున్నారు. వేసవితాపం కారణంగా శీతలపానీయాల ధరలు పెరిగాయి. కొబ్బరి బొండం 35 రూపాయలు నుంచి 150 రూపాయులు, తాటిముంజల రేట్లు కూడా తదనుగుణంగా పెరిగిపోయాయి. మజ్జిగ., నన్నారి లాంటి వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వడగాల్పులకు మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు పట్టణాల్లోని ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారి కర్నూను తలపిస్తున్నాయి. ఇప్పటికైనా ముఖ్యపట్టణాలలో,ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి ఆర్టీసీ బస్టాండ్ తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని,వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎలా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి

- చైర్మన్ కారెం శివాజీ

రా.వా ప్రతినిధి– విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగం ప్రకారం కల్పించిన ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు పరచాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. రిజర్వేషన్ల అమలుపై ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్, మహాత్మాగాంధీకి మధ్య కుదిరిన పూనా ఒడంబడిక మేరకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 335, 341, 342ల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాలలో ఎస్సీ,ఎస్టీ బీసీ కులాలవారికి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక రాయితీలుగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని, కానీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దంగా రిజర్వేషన్లు అమలులో అన్యాయం జరుగుతోందని అన్నారు. రిజర్వేషన్లు ఫలాలను ఇప్పుడిప్పుడే పూర్తిగా అందుకునే సమయంలో ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన రిజర్వేషన్లకు విఘాతం కల్పిస్తూ సరిగాఅమలుజరగకుండాఅడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల భారత సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ ప్రకారం అర్హులైన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు అందుబాటులో ఉన్నప్పటికీ వారికి ప్రమోషన్ ఇచ్చేందుకు వీలు లేకుండా ఉందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ఐక్యంగా ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లనేవి రాజ్యాంగబద్ధమైనవని అగ్రవర్ణాల సోదరులు గమనించా లని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ సెక్రటరీ వై.కొండలరావు, పాపారావు, మల్లిభాస్కరరావు, ఎస్.సి,గిరిజన, బిసి.ఉద్యోగసంఘాలనాయకులు పాల్గొన్నారు.

తనిష్క్ నూతన ఉప బ్రాండ్ 'రివా' ఆవిష్కరణ

రా.వా.ప్రతినిధి, విజయవాడ : భారతీయ వధువుల వివాహ ఆభరణాల కోసం తనిష్క్ జ్యూయలరీ తన ఉపబ్రాండ్ ' రివా' ను ఆవిష్కరించినట్లు టైటాన్ కంపెనీ జ్యువెలరీ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ కుల్హల్లీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండవ ఉపబ్రాండ్ రివాతోఇప్పుడుహస్తకళా నైపుణ్యంతో కూడినవిసృతశ్రేణి అత్యద్భుతమైన ఆభరణాలను ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. బెంగుళూరులోని ఒక ప్రత్యేక బృందం బంగారం, వజ్రాలు, కుందన్, పోల్కీతో ఈ వివాహ ఆభరణాలను తయారుచేస్తుందని తెలిపారు. ఈ ఆభరణలు దేశంలోని ఏ మతానికి చెందిన వధువుకైన తగిన రీతిలో ఉంటాయని అన్నారు. పంజాబీ వధువు కోసం హాథ్‌పూర్,కన్నడిగ వధువుకోసం కమర్‌బంధ్‌లురివాలోలభ్యమవుతాయనితెలిపార ు.వధువులుఇష్టపడేరివాఆభరణాలుఒకలక్షరూపాయలతోప్రారంభమవుతాయని,భారత దేశంలోని 205 స్టోర్స్‌లో లభ్యమవుతాయని తెలిపారు.

ఆటుపోట్ల బతుకువేట

- **కష్టాల వలలో చిక్కుకున్న గంగపుత్రులు**
- **ఆపదలోనూ ఆదుకోని ప్రభుత్వం**
- **మత్స్యకారుల జీవనం దుర్భరం**

నెల్లూరు : నెల్లూరు జిల్లా మత్స్యకారులు కష్టాల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. సముద్రంలో వేట సాగక దుర్భర జీవనం గడుపుతున్నారు. ప్రసుత్తం తినడానికి తిండిలేక అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా పట్టెడన్నం దొరక్క దిక్కులు చూస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతలు జాలర్ల బతుకులు మారుస్తామంటూ వల్లమాలిన ప్రేమ ఒలకబోసినా తర్వాత పట్టించుకునేవారు కానరావడం లేదు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన తీరప్రాంతం నెల్లూరు జిల్లాలో 169 కిలోమీటర్ల వరకు ఉంది. మండలాల్లో 133 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. సుమారు 40 వేల కుటుంబాలకు చెందిన 1.30 లక్షల మంది మత్స్యకారులు సముద్రపు వేట ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఐదేళ్ల క్రితం వరకు సముద్రం వేట మత్స్యకారులకు కాసులు కురిపించింది. తీరంలో ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న పరిశ్రమల ప్రభావంతో వారి జీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏడాది మూడు వంతుల కాలంలో మత్స్యకారులు వేటకు స్వస్తి చెప్పాల్సిన పరస్థితి ఏర్పడింది. కావలి నుంచి తడ వరకు తీరం వెంబడి అనేక ప్రాంతాల్లో పరిశ్రమ లు వెలిశాయి. ముత్తుకూరు ప్రాంతంలో అయితే అన్నీ పరిశ్రమలే. పరిశ్రమల వ్యర్థాలు సమద్రంలో వదలడంతో మత్స్య ఉత్పత్తులకు పెనుముప్పు ఏర్పడింది.సంవత్సరంలో సుమారు రెం డు నెలలు మాత్రమే వేట సాగుతుండటంతో జీవన పోరాటం అగమ్యగోచరంగా మారింది. చేపపిల్లల పునరుత్పత్తి కాలంగా ఏప్రిల్, మే నెలల్లో ప్రభుత్వం సముద్రం వేటను నిలిపి వేస్తుంది. తర్వాత వర్షాకాలం.అనంతరం తుఫాన్లు,వాయుగుండాలు హెచ్చు రికలతె వేట నిలిచిపోతుంది. ఏడాదిలో పూర్తి స్థాయిలో వర్షాలు లేకపోతే అక్టోబరు,నవంబరు నెలలు మాత్రమే సముద్రంలో వేటకు అనుకూలంగా ఉంటుంది. కంపెనీల నుంచి వెలువడే రసాయనిక వ్యర్థజలాలు సముద్రంలో కలవండంతో మత్స్య సంపద పూర్తిగా నశించి పోతున్నది.చిన్నపిల్లలు సైతం కనుమరుగవుతున్నాయి. మత్స్యకారులు ఎన్నో ఆశలతో అలల ఆటుపోట్ల నడుమ వేటకు వెళ్ళినా చేపలు దొరకని పరిస్థితి.ఉసూరుమంటూ తిరిగి రావాల్సివస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా వారి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో వేలాది రూపాయల వలలు, బోట్లను వదిలేసి పరిశ్రమల్లో కార్మికులుగా ఉపాధి వెతుక్కుంటున్నారు. కాలుష్యకోరల్లో చిక్కుకున్న తమ గ్రామాలను ఇతర ప్రాంతాలకు తరలించాలంటూ మత్స్యకారులు రాస్తారోకో, ధర్నాలతో రోడ్డెక్కారు. వీరి సమస్యలనుపట్టించుక

ప్రాభవం కోల్పోయిన ఉగాది

రా.వా.ప్రతినిధి : శాస్త్రోక్తంగా జరుపుకోవాల్సిన ఉగాది పండుగ క్రమంగా మసకబారుతోంది. ఉగాదిని గతంలో ఎంతో వైభవంగా నిర్వహించుకొనేవారు.వేకువ ఝామున లేచి అభ్యంగన స్నానాలు ఆచరించి మేళతాళాల మధ్య మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించుకొనే వారు. వేప పూతతో కూడిన మండలతో పాటు మామిడి మండలు కట్టి దర్వాజాల కిరువైపులా చెరకు గడలను ఏర్పాటు చేసేవారు. సాంకేతికపరంగా ఎంతో ఎత్తుకు ఎదిగిన నేటి తరం ఉగాది పచ్చడికే పరిమితమవుతోంది. ఒక రోజు ముందుగానే వేపపూత,మామిడికాయలు కొనుక్కొని ఫ్రిజ్‌లలో భద్రపర్చుకోవటానికి అలవాటు పడ్డారు. కానీ పండుగ రోజునే స్నానాదికాలను పూర్తి చేసుకొని తాజాగా వేపపూత కోసుకొని మామిడి కాయ, చింతపండు పులుసు, బెల్లం, చెరకుముక్కలు, కారం ఉప్పుతో కలపుకొని తీసుకోవాలి.ఇది మన జీవితంలో కష్ట, సుఖాలు,ఒడిదుడుకులకు సూచనలని పెద్దలు పేర్కొంటారు. ఆంగ్ల సంవత్సరాది జరుపుకొన్నంత ఆనంద వాతావరణంలో ఉగాది వేడుకలను నిర్వహించడం లేదు. గతంలో కమ్మని పిండి వంటలు చేసుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపేవారు. అలా సంవత్సరం మొదటి రోజున గడిపితే సంవత్సరం మొదటి రోజున గడిపితే సంవత్సరం పొడుగునా ఆ ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తుందనే నమ్మకం.సంక్రాంతి మాదిరిగానే ఉగాదిని కూడా ప్రభుత్వపరంగా నిర్వహిస్తూ తెలుగు తనాన్ని పెంపొందింజేందుకు కృషి సల్పాలని పలువురు కోరుతున్నారు.

మే 21 నుంచి ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్యాకేంద్రం మే 21వ తేదీ నుంచి జూన్ రెండవ వారం వరకు యూజీ, పీజీ కోర్సులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్షల సమస్వయకర్త డాక్టర్ కె. వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష ఫీజు ఏప్రియల్ 12వ తేదీన వరకు చెల్లించవచ్చుని, రూ.100 అపరాద రుసుముతో ఏప్రియల్ 20వ తేదీవరకు, రూ. 500 అపరాద రుసుముతో ఏప్రియల్ నెలాఖరు వరకు ఫీజు చెల్లించవచ్చుని వివరించారు. పరీక్ష ఫీజు వివరాలు, టైమ్ టేబుల్ విశ్వవిద్యా లయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు సూచించారు. విద్యార్థుల గుర్తింపు కార్డులు, హాల్ టికెట్‌లను త్వరలో వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వీరయ్య తెలిపారు.

బ్యాంకులకు సెలవల్లేవ్

- ఆర్బీఐ కీలక ఆదేశాలు

ముంబై : ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ అన్ని రోజులూ వరుసగా పని చేయాల్సిందేనని భారత రిజర్వుబ్యాంకు కీలక ఆదేశాలు జారి చేసింది. దీంతో బ్యాంకులన్నీ వినియోగదారులకు సేవలందించేందుకు అందుబాటులో ఉండే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటుగా కొన్ని ప్రైవేటు బ్యాంకులూ ఈ రోజుల్లో పని చేయాలని తన ఆదేశాల్లో ఆర్బీఐ తెలిపింది. అదే సమయంలో ఎంపిక చేసిన కొన్ని ఆర్బీఐ కార్యాలయాలూ పని చేయనున్నాయి. పన్నుల వసూళ్లు, ప్రభుత్వ రసీదు చెల్లింపు విధులను సులభతరం చేసేందుకుగాను, వినియోగదారులకూ సేవల అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ 1, 2017వరకు శని, అదివారం సహా అన్ని రోజుల్లో వినియోగదారుల సేవకు బ్యాంకులు పని చేయనున్నాయి. దీంతో పాటుగా రిజర్వుబ్యాంకు పర్యవేక్షణలోని కొన్ని ప్రభుత్వ విభాగాలూ పని చేస్తాయని సంబంధిత ఆదేశాల్లో స్పష్టం చేశారు.

అగ్రి గోల్డ్ చైర్మన్ కు గుండెపోటు

ఏలూరు: నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి.. ఎగవేశారనే అభియోగాలపై అరెస్టయిన అగ్రి గోల్డ్ చైర్మన్ అవ్వా వెంకట రామారావు, ఎండీ శేషుకుమార్ (నారాయణరావు) మరోసారి అస్వస్థతకు గురయ్యారు. రామారావుకు గుండెపోటు రావడంతో ఏలూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ గుండె సంబంధిత వైద్యనిపుణులు లేకపోవడంతో ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు తెలుస్తోంది. రామారావుకు కొంతకాలం క్రితం బైపాస్ సర్జరీ జరిగింది. పెదపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడంతో రామారావు, శేషుకుమార్ ఏడాదిగా ఏలూరు సబ్ జైలులో రిమాండ్ లో ఉన్నారు. అధిక రక్తపోటు, ఆయాసంతో బాధ పడుతున్న శేషుకుమార్ కూడా విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ముందుగా ఆయనను ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఎటువంటి ఆరోగ్య సమస్య లేదని వైద్యులు తెలిపారు. తనకు ఆయాసంగా ఉందని చెప్పడంతో ఆయనను కూడా విజయవాడ తీసుకెళ్లారు.

గుడ్ న్యూస్: జియో మెంబర్‌షిప్ గడువు పొడిగింపు?

న్యూఢిల్లీ: రిలయన్స్ జియో తాజా పథకం ప్రైమ్ మెంబర్‌షిప్ ఇంకా తీసుకోని జియో ఖాతాదారులకు గుడ్ న్యూస్. ఈ పథకం రిజిస్టర్ గడువును జియో పెంచే అవకాశం ఉందట. మార్చి 31 తో ముగియనున్న ప్రైమ్ మెంబర్ షిప్ రిజిస్ట్రేషన్ గడువును ఆర్ఐఎల్ పెంచనుందట. ఈ గడువు మరో నాలుగు రోజుల్లోముగియనుండగా మరింత సమయం పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. తన కస్టమర్ల సౌలభ్యంకోసం ఈ గడువును మరో నెలపాటు పొడిగించే అవకాశం ఉందని సమాచారం.

కాగా ఉచిత డాటా ప్రకనటతో టెలికాం మార్కెట్ లో సునామీ సృష్టించిన రిలయన్స్ జియో తాజాగా టారిఫ్‌లను ప్రకటించింది. ముఖ్యంగా వన్‌టైం ఫీజు రూ. 99 తో ప్రైమ్ మెంబర్ షిప్ రిజిస్ట్రేషన్ ప్లాన్‌ను లాంచ్ చేసింది. ఈ నమోదు కార్యక్రమం మార్చి 1 నుంచి ప్రారంభమ్మై మార్చిలో 31న ముగియనుంది. దీని ద్వారా ప్రస్తుతం అమల్లో ఉన్న ఆఫర్లను వినియోగదారులు 2018వరకు పొందవచ్చని తెలిపింది. మరోవైపు గత ఫిబ్రవరిలో ఆర్ఐఎల్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఏప్రిల్ నెలనుంచి ప్రత్యర్థులతో పోలిస్తే తమ వినియోగదారులు 20 శాతం ఎక్కువ డేటా సహా, ఇతర ఆఫర్లను అందించనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ వార్తలపై రిలయన్స్ జియో అధికారికంగా స్పందించాల్సి ఉంది.

తుళ్లూరులో చలివేంద్రం ప్రారంభం

రా.వా.ప్రతినిధి ;(తుళ్లూరు) : మండల కేంద్రం తుళ్లూరు పెద్దబజారులో చలివేంద్రం ప్రారంభించారు. వైసీపీ నాయకులు పువ్వాడ చంద్రశేఖర్ (నల్లబాబు) జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రంలో ప్రజలకు మినరల్ వాటర్ ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు వైసీపీ నాయకులు పువ్వాడ లలిత్ చెప్పారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ఆపేస్తా.. పార్టీ ముఖ్యం: కేశినేని నాని

విజయవాడ: రవాణా శాఖ కమీషనర్ బాలసుబ్రహ్మణ్యంపై దాడి ఘటన దురదృష్టకరమని టీడీపీ నాయకులు కేశినేని నాని, బోండా ఉమామహేశ్వరావు అన్నారు. నిన్న జరిగిన ఘటనపై సీఎం చంద్రబాబును కలిసి వారు వివరణ ఇచ్చారు. సీఎంతో భేటీ తర్వాత వారిద్దరూ విలేకరులతో మాట్లాడారు. నిన్న జరిగిన ఘటన దురదృష్టకరమని ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సీఎం తమను మందలించారని చెప్పారు. రవాణా శాఖ కమీషనర్ ను కలిసి విచారం వ్యక్తం చేస్తామని, తమకు ఎలాంటి బేషజాలు లేవని అన్నారు. తాము ఎవరినీ దూషించలేదని ఎంపీ కేశినేని నాని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన బస్సులను ఆపేయడానికి సిద్ధమని, తనకు పార్టీ ముఖ్యమని ప్రకటించారు. పొరపాట్లు జరిగివుంటే క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఫుడ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ గ్రామస్థుల బైఠాయింపు

నరసాపురం : గ్రామీణ మండలం కె.బేతపూడి, తుందుర్రులో నిర్మిస్తున్న మెగా ఆక్వా ఫుడ్‌పార్క్‌ను వ్యతిరేకిస్తూ స్థానికులు తుందుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రహదారిపై బైఠాయించారు. ఫుడ్‌పార్క్ వైపు చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించిన స్థానికులను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది

టెన్త్ లీకేజీపై రచ్చ

- మంత్రులు నారాయణ, గంటాల బర్తరఫ్‌కు వైసీపీ పట్టు
- రోజంతా కొనసాగిన ప్రతిపక్ష సభ్యుల ఆందోళన
- మూడుసార్లు వాయిదా పడ్డ శాసనసభ
- నిరసనల మధ్యే ద్రవ్యవినిమయంతో సహా పలు బిల్లులకు సభ ఆమోదం

రా.వా.ప్రతినిధి-అమరావతి : పదవ తరగతి సైన్స్ ప్రశ్నాపత్రం లీకు వ్యవహారం అసెంబ్లీలో పెనుదుమారం రేపింది. నెల్లూరు నారాయణ విద్యాసంస్థ నుండి పేపర్ లీకైనట్లు విద్యాశాఖ డైరెక్టర్ ఇచ్చిన నివేదికను విపక్షనేత వైఎస్ జగన్ సభలో ప్రవేశపెట్టడంతో అధికారపక్షం ఇరకాటంలో పడింది. అయితే దీనిపై వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించగా, చర్చ జరగాల్సిందేనని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. లీకేజీకి సూత్రధారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సభను స్తంభింపజేశారు. మంత్రులను బర్తరఫ్ చేయాలంటూ నినాదాలతో హోరెత్తించారు. దీంతో వాయిదాల పర్వం కొనసాగింది. సభ ప్రారంభమైన దగ్గర నుండి సాయంత్రం ముగింపు వరకు ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. దీంతో రికార్డుస్థాయిలో సభ మూడుసార్లు వాయిదా పడింది. తొలుత ఉదయం పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ, ప్రభుత్వ చర్యలపై సభలో చర్చించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పి.అనిల్‌కుమార్ వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని స్పీకర్ తిరస్కరిస్తూ ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. ప్రతిపక్ష నేత జగన్ మాట్లాడుతూ టెన్‌క్లాస్ పేపర్ల లీకేజీపై ఏపీ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇచ్చిన నివేదికను చూపిస్తూ, నెల్లూరు నారాయణ విద్యాసంస్థల్లో పేపర్ లీకైనట్లు నివేదికలో తేలినందున దీని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈలోగా స్పీకర్ జగన్ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, కారకులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేసారు. నెల్లూరు నారాయణ స్కూల్‌లో పదో తరగతి పరీక్ష పేపర్ లీకవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిబద్ధతతో చదివి పరీక్ష రాయాలనుకున్న విద్యార్థినీ విద్యార్థులపట్ల ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం గొడ్డలిపెట్టుగా మారుతుంది. చంద్రబాబు రాష్ట్రంలో విద్యారంగాన్ని వియ్యంకులకు అప్పగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న విద్యారంగాన్ని సైతం తమ కనుసన్నల్లో నడిపేందుకు మంత్రులు నారాయణ, గంటా శ్రీనివాసరావులు పావులు కదుపుతున్నారు. మంత్రి నారాయణకు సంబంధించిన స్కూల్‌లోనే పేపర్ లీకేజీలు జరగడాన్ని బట్టిచూస్తే వియ్యంకుల పదవీ దుర్వినియోగం బహిర్గతమవుతుంది. ఈ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహించి నారాయణ, గంటా శ్రీనివారసరావులు తక్షణమే మంత్రి పదవులనుండి వైదొలగాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. అధికార పార్టీకి తదౌర్జన్యాలకు అక్రమాలకు పాల్పడితే ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేవలం క్షమాపణలతో సరిపుచ్చుతున్న ముఖ్యమంత్రి, తప్పును ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేసులకు, అరెస్టులకు తెగబడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకో న్యాయం, ఎదుటివారికో న్యాయం రీతిన పాలన సాగించడం సరికాదని హితదు పలికారు.

పల్నాడుకు తాగునీరందించండి : రాయపాటి

గుంటూరు సిటీ : పల్నాడు ప్రాంతంలోని మాచర్ల, వినుకొండ నియోజక వర్గాలలో గ్రామాలన్నిటికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో సిద్ధం చేసిన వాటర్ గ్రిడ్ ప్రతిపాదనను కేంద్రానికి చేరేలా చూడాలని నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరారు. అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి కలిసిన ఆయన రూ. 640 కోట్ల అంచనాతో రూపొందించిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ జాప్యం చేస్తుందని ఫిర్యాదు చేశారు. ఈ ప్రాజెక్టు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు రేడీ అయినప్పటికీ రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులతో కలిపి పంపాలని పంచాయితీరాజ్ శాఖ అధికారులు ఆలోచిస్తున్నారని తెలిపారు. ప్రపంచ బ్యాంకు లేదా జైకా రుణం రూపంలో ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి 90 శాతం నిధులు సబ్సిడీ రూపంలో అందుతాయని ఎంపీ చెప్పారు. మాచర్ల, వెల్దుర్తి మండలాలకు తాగునీరు అనుపు, జెర్రివాగు రెండో దశ తాగునీటి పథకాలకు ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. అ పథకాలతో పల్నాడు గిరిజన ప్రాంతాలు ఎక్కువ లబ్ధి పొందుతాయని వివరించారు. మాచర్ల నియోజకవర్గంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద రూ.2.63 కోట్లు మంజూరు చేసి బోర్‌వెల్స్ వేయాలని కోరారు. రూ.38 కోట్ల వ్యయం కానున్న ధర్మవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నివేదిక రాష్ట్ర ఆర్థిక శాఖకు చేరినందున వెంటనే క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బుగ్గవాగు పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యం పెంచే ప్రాజెక్టును తక్షణం చేపట్టాలని, అనువు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం త్వరగా ప్రారంభించాలని సీఎంను కలిసిన వారిలో రాయపాటి రంగారావు, కనుమూరి బాజీచౌదరి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ విద్యార్థులకోసం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు

- విజయవాడలో తొలి కళాశాల మంత్రి నారాయణ వెల్లడి

రా.వా ప్రతినిధి- అమరావతి : రాష్ట్రంలో మున్సిపల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ శాఖమంత్రి పి నారాయణ తెలిపారు. ముందుగా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఒక కళాశాలను ప్రారంభించి, విడతలవారీగా వీటిని అన్ని ప్రాంతాల్లో విస్తరించే యోచనలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని మంత్రి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలోని ఒక్కో తరగతి 50 మంది చొప్పున తొలుత బైపీసీ, ఎంపీసీ కోర్సులతో ప్రారంభిస్తామన్నారు. మున్సిపల్ స్కూళ నుంచి ఫౌండేషన్ కోర్సు చేసి పదోతరగతి విద్యార్థులకే వీటిలో ప్రవేశం ఉంటుందన్నారు. అలాగే మున్సిపల్ స్కూళ్లలో రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇంగ్లీషు మీడియంను తప్పనిసరి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. పదో తరగతి మినహా 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ దశలవారీగా ఇంగ్లీషులో బోధన ఉండటుందన్నారు. ఇంగ్లీషు మీడియాం వద్దని వారంచే వారు తమ పిల్లలకు కూడా తెలుగు మీడియంలో చదివించాలని ఆయన సూచించారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా అడ్డుకోవడం సరికాదని నారాయణ పేర్కొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధనను ఎవరూ అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంగ్లీషు మీడియం అమలు నిర్ణయం నుంచి వెనుకడుగు వేయకుడదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పల్లెల్లో పర్యటిస్తా : కలెక్టర్ భాస్కర్

ఏలూరు : పల్లెల్లో పర్యటిస్తా.. పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలిస్తా.. ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లల్లోనే భోజనం చేస్తా. ఏప్రిల్ 1 నుండి నెలరోజులుపాటు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ చెప్పారు. స్థానిక కలెక్టర్ కార్యాలంలో పంచాయతీ పన్నుల వసూలు, బయోమెట్రిక్ హాజరు, శానిటేషన్, డంపింగ్ యార్డుల నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిన్నరగా పల్లెల ప్రగతికి నిరంతరం వారానికోసారి సమీక్షా సమావేశాలు నిర్వహించానని క్షేత్రస్థాయిలో ఫలితాలు ఆశాజనకంగా ఉన్నది లేనిది స్వయంగా పరిశీలన చేస్తానని తెలిపారు. పల్లెల్లో చెత్త కనిపించినా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేసే చోటే నివాసం ఉండకపోయినా పంచాయతి కార్యదర్శులు నిర్దేశించిన మేరకు ఆయా పల్లెట్ల పరిసరాల పరిశుభ్రత ఎలా ఉందో పూర్తి స్థాయిలో పరిశీలన సాగిస్తానని భాస్కర్ తెలిపారు. పనులుచేయని వారికి కూర్చోబెట్టి జీతాలు ఇచ్చేది లేదని కలెక్టర్ డా. భాస్కర్ స్పష్టం చేశారు. ఏలూరు డివిజన్ పంచాయతి అధికారి రాజ్యలక్ష్మి పనితీరుపై కలెక్టరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ లేఅవుట్లపై చూపించే శ్రద్ధ పల్లెల ప్రగతిపై చూపించాలని కలెక్టరు చెప్పారు. సమావేశంలో జిల్లా పంచాయతి అధికారి కె. సుధాకర్, డివిజినల్ పంచాయతి అధికారులు రాజ్యలక్ష్మి, అమ్మాజీ, సూర్యనారాయణ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్ ఇండియా కొత్త విమాన సర్వీసులు..

రా.వా ప్రతినిధి-అమరావతి: విశాఖ నుంచి ఎయిర్ ఇండియా కొత్తగా విమాన సర్వీసులను ప్రారంభిస్తుంది. ఏప్రిల్ 1 నుంచి ఏటీఆర్ ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా విశాఖకేంద్రంగా ఈసర్వీసులు నడపనున్నారు. ఒక్క బుధవారం మినహా మిగిలిన అన్ని రోజులు ఈ కొత్త విమాన సర్వీసులు నడుస్తాయి. వ్తేజాగ్‌లో ఉదయం 6.30 గంటలకు బయలుదేరే ఏ 1 9567 విమాన సర్వీసులు విజయవాడ మీదుగా ఉదయం 9 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరిగి ఎ1 9528 సర్వీసు విమానం ఉదయం 9.25గంటలకు తిరుపతి బయలుదేరి విజయవాడ మీదగా 11 గంటల 55 నిముషాలకు మ్తెజాగ్ చేరుకుంటుంది. అలాగే మ్తెజగ్‌లో మధ్యా 12.40గంటలకు బయలుదేరే ఎ1 9528 సర్వీసు భవనేశ్వరకు మధ్యాహ్నం 1.05కి చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.55 గంటలకు మ్తెజగ్ చేరుకుంటుంది. మ్తెజగ్‌లో సాయంత్రం 4.35 గంటలకు బయలుదేరే ఎ1 9535 విమాన సర్వీసు రాయపూర్‌కు సాయంత్రం 6గంటలకు చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 6.25 గంటలకు రాయ్‌పూర్ నుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు మ్తెజగ్ చేరుకుంటుంది. మ్తెజగ్‌లో ఉదయం 10.45 గంటలకు బయలుదేరే ఎ1 9537 విమాన సర్వీసు విజయవాడ మీదుగా మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ సర్వీసు ఒక్క బుధవారం మాత్రమే నడుపుతారు.

ఆంధ్రా వర్సిటీలో అరాచకాలను నియంత్రించాలి

- ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి

రా.వా.ప్రతినిధి- గుంటూరు: విశాఖపట్నంలో ఉన్న ఆంధ్రాయూనివర్సిటీలో జరుగుతున్న అరాచకాలను తక్షణమే నియంత్రించాలని ఎమ్మేల్సీ ఎంవీవీఎస్ మూర్తి కోరారు. రాష్ట్రశాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ వసతిగృహంలో నాన్‌బోర్డర్స్ (ఇతర) ఎలా వసతి పొందుతున్నారని ప్రశ్నించారు. పైగా విద్యార్థులకు గంజాయి వంటి మత్తుపదార్థాలను సరఫరా చేసేవారి పై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. ఒక విషసంస్కృతి యూనివర్సిలను రాజ్యమేలుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిమాండు చేశారు. దీనికి రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు బదులిస్తూ ఆంధ్రాయూనివర్సిటీలో నాన్‌బోర్డర్స్ (ఇతర) ఉండకూడదనే ఆదేశాలు ఇచ్చామన్నారు. పైగా త్వరలో సీసీ కెమేరాలు పెడుతున్నామన్నారు దీని ద్వారా నిరంతరం పర్యవేక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి ఎక్కవ నుంచి సప్లయి అవుతుందో తెలుసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. గంజాయి సరఫరా చేసే వారిని అరెస్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు.

కృష్ణాజిల్లాపరిషత్‌స్థాయి సంఘం సమావేశాలు

రా.వా.ప్రతినిధిమచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : కృష్ణాజిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈనెల26 వ తేది జిల్లా పరిషత్‌లో జరుగుతాయని సిఇవో ఇన్‌చార్జీ ఎన్.వి.వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేది ఆదివారం ఉదయం 10.30 గంటలకు గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం అంశాలపై 2,3, స్థాయి సంఘాలు ఉదయం 11.30 గంటలకు విద్య, వైద్యం, స్త్రీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం అంశాలపై 4,5,6 స్థాయి సంఘాలు, మద్యాహ్నం 12.30 గంటలకు ప్లానింగ్-ఆర్థికం, పనులు అంశాలపై 1,7 స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయని కావున గౌరవ సభ్యులు అధికారులు హాజరు కావలసిందిగా సిఒవె తెలియజేశారు.

తంతఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

రా.వా. ప్రతినిధి మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు: పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్ ద్వారా మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఉత్తమ ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాధం, డి.శ్రీనివాసరావు, నోబుల్ కళాశ్రాల పి.డి. రమేష్ దేశపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మీ పాలిటెక్నిక్ సిబ్బంది ధర్నా

రా.వా.ప్రతినిధి మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : వరలక్ష్మీ పాలిటెక్నిక్ వద్ద తమ కోర్కెలు సాధనకై పాలిటెక్నిక్ సిబ్బంది, వివిద ట్రేడ్ యూనియన్ నాయకులు పర్యవేక్షణలో ధర్నా జరిగింది. పట్టణంలోని వివిధ సంఘాల కార్యాచరణ కమిటీల నిర్ణయము ప్రకారం పికెటింగ్ చేయుటకు నిర్ణయించి విద్యార్థుల భవిష్యత్తుకు విఘాతం ఏర్పడే అవకాశం వున్నందున తదుపరి తమ నిరసన తెలుపుతూ కాలేజీ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా సిఐటియు బందరు డివిజన్ కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ మొండి వైఖరి విడనాడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేది మేనేజ్‌మెంట్ వారితో కార్యచరణ సంఘం వారు జరిపే చర్యలలో పరిష్కారం కాని యెడల వివిధ కార్యక్రమముల ద్వారా ఆందోళన చేపట్టి ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఎఐటియుసి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎల్.ఫిలిప్ మాట్లాడుతూ సిబ్బందికి 32 నెలలు జీతభత్యముల బకాయిలను తక్షణమే చెల్లించి సిబ్బంది న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని మేనేజ్‌మెంట్ వారికి సూచించారు. ఈ సంఘం కార్యదర్శి కె.కృష్ణమోహన్ మాట్లాడుతూ 32 నెలల సమయం చాలా ఎక్కువని ఈ సమస్య పరిష్కారానికి వెంటనే తగు చర్యలు గైకొని పరిష్కరించనియెడలతక్షణమేజి.వో.ఎమ్.ఎస్.నెం.865అమలుపరచడానికిప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా మేనేజ్‌వమెంట్ వారిని ఈ సంధర్భంలో కోరినారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

రా.వా.ప్రతినిధి ; (తాడికొండ) : తాడికొండ గోపాలకృష్ణ మందిర కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. పడమర వీధి జెండా చెట్టు వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని కమిటీ సభ్యులు ప్రారంభించారు.

రాజుపేట పిండాలదొడ్డి ఆక్రమణలు

రా.వా. ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు 1.15సెం. ఒక ఎకరా 15.సెం సుమారుగా 10 కోట్ల విలువైన భూమి ఆక్రమణలపై బి.సి.నాయకులు గడ్డం రాజు లోకాయుక్తను ఆశ్రయించగా లోకాయుక్త వారు విచారించి ఆక్రమణలు తొలగించమని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ అధికారులతో విచారణ నిర్వహించి ఆక్రమణలు తొలగించమని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే ఆక్రమణలు తొలగించి పిండాల దొడ్డి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మౌళిక వసతులు కల్పించాలని బి.సి. నాయకులు గడ్డంరాజు డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా దాతలు ఇచ్చిన పార్కులు స్మశానాలు, మున్సిపల్ స్థలాలు ఆక్రమణదారులు ఆక్రమిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుని అధికారులు నిర్లక్ష్యం వీడాలని రాజు తెలిపారు.

తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చంద్రన్న భీమా పథకం

రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : కానూరు గ్రామ నివాసి బొమ్మిడి నాగరాజు మరణించగా ఈ నెల 27వ తారీఖున చంద్రన్న భీమా పథకం కింద సుమారు కుటుంబానికి రూ.30,000లను వ్యవసాయ మార్కెట్ కమిటీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మన నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న భీమా పథకంలో రూ..15 చెల్లించి చేరవలెనని తెలిపారు. సంవత్సరంనకు రూ.15లు చెల్లించటం వల్ల సాధారణ మరణమైతే మనిషికి రూ.30,000 అలాగే ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5,00,000 వరకు వస్తుందని అన్నారు. అంతేకాక ప్రమాదంలో అంగవైకల్యం వస్తే రూ.3,72,000లు వస్తాయని తెల్పినారు. అలాగే పింక్ కార్డు ఉన్నవారు ఎన్.టి.ఆర్. ఆరోగ్య రక్ష క్రింద రూ.1,200 సంవత్సరమునకు కడితే వారికి ఆసుపత్రి ట్రీట్‌మెంట్ ఖర్చు రూ.2,00,000లు వరకు పొందవచ్చునని తెల్పినారు. కార్యక్రమానికి శేరు పాము, ఎం.ఎస్. భీమా మిత్ర తూము సరళా దేవి పాల్గొన్నారు.

ఏప్రిల్ 6 లోగా ఆరోగ్యరక్ష పథకం

కలెక్టర్ ఆదేశం

రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు : అందరికి ఆరోగ్యం అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య రక్ష పథకం క్రింద జిల్లాలో అర్హులైన వారందరిని నమోదు చేసేందుకు రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బాబు.ఎ ప్రత్యేకాధికారులు ఎంపిడీవోలకు సూచించారు. మచిలీపట్నం నుండి కలెక్టర్ జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు,ప్రత్యేకాధికారులు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదిలోగా ఆషా వర్కర్లు, ఎఎన్ఎంలు, ఆరోగ్యమిత్ర సహకారంతో గ్రామాలలో, మండలాల్లో, వార్డులలో తెల్లరేషన్ కార్డులు లేని వారిలో అర్హులైన వారందరిని ఈ పథకంలో చేర్చాలని ఆయన ఆదేశించారు. ప్రజాసాధికార సర్వే వివరాలు ప్రకారం సంబంధిత అర్హులైన వారిని గుర్తించి త్వరితగతిన ఈ కార్యక్రమంలో విజయవంతం చేయవలసిందిగా ఆయన సూచించారు. ఈ ఆరోగ్య రక్ష పథకం నుండి ఒక్కొక్కరికి 1200 రూ,లు ప్రీమియం చెల్లించినట్లయితే 2.50 లక్షల రూ.ల వరకు హెల్త్ కవరేజి వారికి అందుతుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 6303 కుటుంబాలు ఆరోగ్య రక్ష పథకంలో నమోదు అయ్యాయని మిగత కుటుంబాలను కూడా త్వరితగతిన చేర్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఆరోగ్యశ్రీ పథకాలలో మాదిరిగా వీరికి కూడా 1000 పైగా జబ్బులకు వైద్య చికిత్స సేవలు ఉచితంగా అందుతాయని ఆయన తెలిపారు.

మున్సిపల్ హైస్కూల్‌లో ట్రైనింగ్ సెంటర్

రా.వా. ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు: 38వ వార్డు ఈడేపల్లి మున్సిపల్ హైస్కూల్‌లో మొట్ట మొదటిగా కుట్టుమిషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 3 నెలలు వ్యవధిని పూర్తి చేసుకొన్న కాపు మహిళలకు ఆ సామాజిక వర్గానికి చెందిన చలమలశెట్టి రమేష్, కొట్టె అంకా వెంకట్రావ్, తలారి రాంబాబు, వడ్లమూడి ఉమా, కో-ఆప్షన్ సభ్యులు గనిపిశెట్టి గోపాల్, పల్లపాటిసుబ్రహ్మణ్యం సర్టిఫికేట్లు అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్ని చైతన్య పరిచి, వారిని ఆర్థికంగా ఎదగాలని, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా కేవలం కుట్టు మిషన్లపై కాకుండా వారు యూనిట్లను నెలకొల్పాలని, అభివృద్ధిని సాధించాని కోరారు. రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ చలమలశెట్లి రామానుజయ్య, కొల్లు రవీంద్రను కోరగా గతంలో మెప్మా సెక్షన్ క్రింద శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు రావని, సర్టిఫికేట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తారని తెలియజేశారు. తదుపరి మహిళలు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కుట్టిన దుస్తులను కాపు సామాజిక పెద్దలు పరిశీలించి, వారికి అభినందనలు తెలియజేశారు.

జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగవంతం



రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు: వచ్చే జూన్ 2 నాటికి జిల్లాలో ప్రతి కుటుంబం గ్యాసు కనెక్షన్ కలిగిన జిల్లాగా ప్రకటించుటకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాబు.ఎ. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో కలెక్టరు సమావేశమై మీ కోసం నిర్వహించి ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంపై కలెక్టర్ సమీక్షిస్తు గత వారంలో 18 గ్రామాలను ఒడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించగా, ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 434 గ్రామాలను ఒడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించినట్లు, వచ్చే మే మాసాంతానికి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటించుటకు జిల్లాలో పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల కొరత లేదని, వారంలో చెల్లింపులు చేస్తారన్నారు. కాబట్టి అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు లేని కుటుంబాలకు జూన్ 2 లోగా గ్యాస్ కనెక్షన్లు అందించాలని అధికారులను ఆదేశించారు.

రూపాయితో 20 కి.మీ.

బ్యాటరీతో నడిచే సైకిల్ రూపొందించిన ఇంజినీరింగ్ విద్యార్థులు

నాగోలు: ఒక్క రూపాయి ఖర్చుతో 20 కిలోమీటర్లు దూరం బ్యాటరీతో నడిచే సైకిల్‌ను తయారుచేశారు ఘట్‌కేసర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాల ట్రిపుల్ ఈ విభాగంలో చివరిసంవత్సరం చదువుతున్న విద్యార్థులు. తమ ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా వినోద్, సాయిరామ్, అనిల్‌కుమార్, కార్తీక్, రాజేష్, భరత్‌కుమార్, సతీష్, సత్తిరెడ్డి ఓ బృందంగా ఏర్పడ్డారు. అనేక పుస్తకాలు, ఆన్‌లైన్‌లో పత్రికలు తిరగేశారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్నోవేటివ్ టెక్నాలజీ(జేఈఐటీ)కి చెందిన కథనాన్ని చదివి పర్యావరణ హితకారి అయిన సైకిల్‌ను రూపొందించారు. ఈ సైకిల్‌ను తొక్కుతూ వెళ్లొచ్చు.. అలసిపోతే బ్యాటరీ ఆన్‌చేసి హాయిగా సాగిపోవచ్చు. గంటన్నరపాటు ఛార్జింగ్ చేస్తే చాలు.. గంటకు 25 నుంచి 30కిలోమీటర్ల వేగంతో 30 నుంచి 40కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చు. 20 కిలోమీటర్లు నడిచేందుకు ఒక్క యూనిట్ విద్యుత్తులో కేవలం నాలుగోవంతు మాత్రమే ఈ సైకిలు వినియోగిస్తుంది. ప్రస్తుతం జపాన్, చైనా, అమెరికాలోని పరిశ్రమల్లో ఇలాంటి సైకిళ్లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. మనదేశంలోనూ చెన్నైలోని హుల్లికల్ అనే సంస్థ ఇలాంటి సైకిళ్లు రూపొందించాలనే ఆలోచనలో ఉంది.

రమ్య ఘటనతో చలించి..

ఇటీవల నగరంలో మైనర్లు వాహనం నడిపి రమ్య అనే బాలికతోపాటు ఆమె కుటుంబంలోని మూడుతరాలకు చెందిన వ్యక్తులు మృత్యువాతపడటం ఈ విద్యార్థులను కదిలించింది. వృద్ధులు, మైనర్లు సైతం తక్కువ వేగంతో.. తక్కువ ఖర్చుతో సులువుగా... జాగ్రత్తగా నడిపేలా వాహనం తయారుచేయాలనే సంకల్పంతో తుక్కుగోదాముకు వెళ్లి రూ.500/-లకే పాతసైకిలు ఫ్రేమును కొన్నారు. దానికి సెల్‌ఫోనుల్లో వాడే లిథియం అయాన్ బ్యాటరీల మాదిరిగా పనిచేసే హుల్లికల్ సంస్థకు చెందిన 48 ఓల్టులు(8.8 ఆంపియర్ పర్ అవర్) శక్తికలిగిన బ్యాటరీ అమర్చారు. 250వాట్‌లు, 5.5ఆంపియర్ల శక్తికలిగిన ప్రత్యేక హబ్‌మోటర్‌ను బిగించారు. బ్యాటరీ ద్వారా కాంబో బ్రేకులు, యాక్సలేటర్‌ను నియంత్రించేందుకు ఓ కంట్రోలర్‌ను అమర్చారు. 5 ఓల్టుల శక్తికలిగిన చిన్న లైటు, అందులోనే హారన్, బ్యాటరీ ఆన్‌చేసేందుకు.. చోరీకాకుండా చూసేందుకు తాళంవేసుకునే ఏర్పాట్లతో 'ఈ సైకిలు'ను సిద్ధం చేశారు.

ఖర్చు తగ్గిస్తాం..

తాజాగా.. నగరం నుంచి 20కిలోమీటర్ల దూరంలోని తమ కళాశాలకు గత వారం రోజులుగా ఇదే సైకిలుపై వెళ్లివస్తూ అవసరమైన మార్పులు చేర్పులు చేస్తున్నారు. త్వరలో సౌరశక్తితో ఈ సైకిలు నడిచేలా, సైకిలు తొక్కుతుంటే బ్యాటరీ రీఛార్జి అయ్యేలా ఏర్పాట్లు చేయనున్నామనీ.. బ్యాటరీలో ఎంతమేరకు శక్తి ఉందో.. ఎంత దూరం వెళ్తుందో వంటి అంశాలన్ని ప్రతిఫలించేలా ఓ రీడింగ్ మానిటర్‌ను సైతం ఈ సైకిలుకు పొందుపరిచి నిర్వహణ ఖర్చు అతితక్కువగా ఉండేలా చూస్తామని ఈ ఇంజినీరింగ్ విద్యార్థులు తెలిపారు. తాము ప్రస్తుతం రూపొందించిన సైకిలుకు (250వాట్స్ మోటర్, 48 వోల్టులు.. 8.8 ఆంపియర్ పర్ అవర్ బ్యాటరీ, 100కేజీల బరువు మోయగలదు) రూ.30వేల వరకు ఖర్చుచేశామని.. దీనిని 150వాట్స్, 100వాట్స్ బ్యాటరీలకు తగ్గిస్తూ 18వేలు, రూ.12వేలల్లోనే రూపొందించగలమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో జలసిరులు

- పోలవరంతో కరువును జయిస్తాం
- 2018 నాటికి గ్రావిటీతో నీరు
- ప్రపంచంలోనే ఉత్తమ నిర్మాణం
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవగాహన సమావేశంలో చంద్రబాబు

రా.వా ప్రతినిధి- అమరావతి : రాష్ట్రాన్ని సుభిక్షం చేసే శక్తిసామర్థ్యాలు పోలవరం ప్రాజెక్టుకు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాబోయే సంవత్సరం నుంచి రాష్ట్రంలో జలసిరులతో కరవును జయించితీరుతామన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఏడాదిపాటు వానలు లేకపోయినా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి జీవవాడైన పోలవరాన్ని 2018 నాటికి పూర్తిచేసి గ్రావిటీతో నీటిని అందించి తీరుతామన్నారు. శాసనసభ కమిటీహాలు- 2లో పోలవరం ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఏ ప్రాజెక్టుకూ లేని విధంగా అత్యంత పొడవైన అప్రోచ్ చానల్, అంత్యంత ఎత్తైన గేట్ల ఏర్పాటు, అత్యంత లోతు నుంచి డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పోలిస్తే పోలవరం చైనాలోని త్రీగోర్జెస్ ప్రాజెక్టుకు ఏమాత్రం తీసిపోదని ఆయన స్పష్టం చేశారు. పోలవరం నుంచి ఏయే ప్రాజెక్టులకు నీటిని ఎలా అందచేస్తాం.. ఏవిధంగా వినియోగించుకుంటాం.. అనే అంశాలను స్వయంగా ఆయన వివరించారు. రాయలసీమలోని హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులకు శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేసేందుకు పోలవరం ప్రాజెక్టుతోనే సాధ్యంకాగలదన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా 40 టీఎంసీల నీటిని రిజర్వాయర్‌లో భద్రపరచి, నాగార్జునసాగర్ ఎడమ కాలువకు తరలిస్తామన్నారు. అమరావతి ఎగువన 10 టీఎంసీల సామర్థ్యంతో బ్యారేజ్ నిర్మాణాన్ని కూడా యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలవరంకు నాబార్డు ద్వారా ఆర్థిక సహకారం అందుతోందని, ప్రాజెక్టుకు నిధుల పరంగా ఎలాంటి అటంకాలు లేవన్నారు. ఏటా వేలాది టీఎంసీల నీరు సముద్రం పాలుకాకుండా రాష్ట్రానికి ఉపయోగపడేవిధంగా చేయాలన్నదే తన సంకల్పంగా ఆయన పేర్కొన్నారు. భూసేకరణకు పెద్దమొత్తంలో పరిహారం అందిస్తున్నామని, దీంతో అంచనా వ్యయం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ప్రాజెక్టు పనుల పురోగతితోపాటు స్పిల్‌వే, స్పిల్ చానల్ తదితర నిర్మాణ వివరాలను అధికారులు సభ్యులకు వివరించారు. వివిధ దశలుగా జరుగుతున్న పనులను చీఫ్ ఇంజనీర్ రమేష్ ప్రాజెక్టు వద్ద నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా తెలియచేశారు. పోలవరం ఆకృతుల ఆమోదం దగ్గర్నుంచి నాణ్యత పరిశీలన తదితరాలను సెంట్రల్ బోర్డు పర్యవేక్షణలోనే జరుగుతాయన్నారు.కుడి, ఎడమ కాలువ, హెడ్‌వర్క్‌తో కలిపి ఇప్పటి వరకూ 40.65 శాతం పనులు పూర్తియినట్లు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ తెలిపారు. పోలవరంతో విశాఖకు 23.44 టీఎంసీల నీటిని తరలించడం, 540 గ్రామాల్లో 28.5 లక్షల మంది ప్రజలదాహార్తిని తీర్చడం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అలాగే పొరుగునున్న ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లకు 1.5 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఉభయ సభల సభ్యులు, జలవనరులశాఖ అధికారులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ గుప్తా, నిర్మాణం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

షాదీఖానా కాంప్లెక్స్‌కు తాళాలు

ఆస్తిపన్ను చెల్లించలేదని చర్యలు తీసుకున్న అధికారులు

నరసరావుపేట : ఆస్తిపన్ను చెల్లించలేదనే కారణంతో షాదీఖానా కాంప్లెక్స్ (మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ కాంప్లెక్స్)కు నరసరావుపేట పురపాలక సంఘానికి చెందిన రెవెన్యూ అధికారులు తాళాలు వేశారు. కాంప్లెక్స్‌కు సంబంధించి రూ.3 లక్షల వరకు బకాయి ఉండటంతో తాళాలు వేసినట్టు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవీ, ఆర్ఓ ఏ.ఎం.శ్రీనివాసరావు తెలిపారు. అలాగే సత్తెనపల్లిరోడ్డులోని పీర్లచావిడిలో ఉన్న మూడుషాపులకు సంబంధించి ఆస్తిపన్ను బకాయి ఉండటంతో వాటికి కూడా తాళాలు వేశారు. అయితే రూ.1.10 లక్షలకు గాను రూ.60వేలు చెల్లించటంతో వాటికి తాళాలు తీశారు.

ఆస్తిపన్ను చెల్లించడం లేదు...

సుమారు 18 షాపుల సముదాయంతో ఉన్న షాదీఖానా కంప్లెక్స్ నిర్వాహకులు గత ఆరేడేళ్లుగా పురపాలకసంఘానికి ఆస్తిపన్ను చెల్లించకపోవటంతో సుమారు రూ.3 లక్షల ఆస్తిపన్ను బకాయిపడిందని రెవెన్యూ అధికారి ఏ.ఎం.శ్రీనివాసరావు తెలిపారు. దీనిపై ప్రస్తుత అంజుమన్ కమిటీ నరసరావుపేట అధ్యక్షుడు మన్నాన్ షరీఫ్‌కు నోటీసులు అందజేయటంతోపాటు పలుమార్లు ఫోన్ ద్వారా తెలియచేశామన్నారు. స్పందన రాకపోవటంతో తాళాలు వేశామన్నారు. బకాయి పడిన రూ.3 లక్షల్లో రూ.1.5 లక్షలు చెల్లిస్తే తాళాలు తీసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీనిపై అంజుమన్ కమిటీ కోశాధికారి జానిమౌలాలి స్పందిస్తూ కాంప్లెక్స్ 2007 నుంచి 2012 వరకు వక్ఫ్‌బోర్డు ఆధీనంలో ఉందన్నారు. 2012 నుంచి 2014 వరకు ఓ కమిటీ బాధ్యతలను స్వీకరించిందన్నారు. మళ్లీ ఆ కమిటీని రద్దుచేసి 2014-15లో అంజుమన్ కిందనే కాంప్లెక్స్ నడిచిందన్నారు. తమ కమిటీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిందన్నారు. కాంప్లెక్స్‌లోని షాపులవారు సుమారు రూ.6లక్షలవరకు అద్దె చెల్లించాల్సిఉందన్నారు. నెలకు రూ.1.40 లక్షల రాబడి ఉందని, అద్దె ద్వారా వచ్చే ప్రతి రూ. 100లలో రూ.32లు అంజుమన్ సంస్థకు చెల్లించాల్సి ఉందన్నారు. మిగిలిన డబ్బులో పట్టణంలోని ఐదు మసీదులకు నెలకు రూ.40,500లు చెల్లించాల్సి ఉందని, విద్యుత్ బిల్లుల కింద రూ. 30 వేలు చెల్లిస్తున్నామన్నారు.బాకీపడిన ఆస్తిపన్నులో రూ.1.5 లక్షలు రాత్రి చెల్లించామని జానిమౌలాలి చెప్పారు.

షాదీఖానా కాంప్లెక్స్‌కు తాళాలు వేయడంతో మూతపడిన దుకాణాలు

సిగ్గుచేటైన విషయం : ఎం.ఐ.ఎం

నరసరావుపేట అంజుమన్ కమిటీ ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా షాదీఖానాకు అధికారులు తాళాలు వేయాల్సిరావటం సిగ్గుచేటైన విషయమని ఎం.ఐఎం జిల్లా నాయకులు షేక్. మస్తాన్‌వలి ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రతి నెలా అద్దెరూపంలో లక్షల రూపాయలు వసూలుచేస్తున్నారని, అయినప్పటికీ ఆస్తిపన్ను బకాయి పడటం సిగ్గుచేటన్నారు.

ముస్లిం మైనార్టీలను అభివృద్ధి చేస్తున్నామని పదే పదే చెప్పుకునే అధికార టీడీపీ నాయకులకు వారిపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు.

కొటక్ బ్యాంక్..జీరో బ్యాలెన్స్.. జీరో చార్జ్

ముంబై : ఒకవైపు ఏప్రిల్ 1నుంచి ప్రధాన బ్యాంకులు చార్జీల బాదుడుకు సిద్ధమవుతోంటే కొటక్ మహీంద్రా బ్యాంకు (కెఎంబీ) ఖాతాదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాతో పాటు అన్ని డిజిటల్ లావాదేవీలను కూడా ఉచితంగా అందించనుంది. '811' ప్లాన్‌తో ఈ సరికొత్త పథకాన్ని ప్రకటించింది. 811 ఖాతా తెరవడానికి, ఆపరేట్ చేయడానికి ఆధార్, పాన్ నంబర్ ఉంటే చాలని తెలిపింది.డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే దిశగా ఈ కొత్త పథకాన్ని ప్రారంభించినట్టు బ్యాంకు వెల్లడించింది. మొబైల్ ఫోన్ల ద్వారా డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రోత్సహించేందుకు, రాబోయే 18 నెలల్లో 16 మిలియన్ల వినియోగాదారులను సాధించే లక్ష్యంతో ఉన్నట్టు (కెఎంబీ) తెలిపింది. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఐదు నిమిషాలలోనే మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ ద్వారా ఈ ఖాతాను తెరవవచ్చు. ఆధార్ ఆధారిత వన్ టైం పాస్‌వర్డ్ ప్రయాణీకరణ ద్వారా ఖాతా ఓపెన్ అవుతుంది. 811 పొదుపు ఖాతా పథకం ద్వారా 100పైగా ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ఆర్థిక లావాదేవీలు నిర్వహణతోపాటు, ఆన్‌లైన్ షాపింగ్, విమానాలు, సినిమా టికెట్లు, హోటల్ గదులు బుకింగ్ సేవలను పొందువచ్చు. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ సేవలను కూడా అనుమతిస్తుంది. కస్టమర్లకు వర్చ్యువల్ డెబిట్ కార్డు ఉచితం. అంటే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేజ్. (యూపీఐ) ఆధార్ లేదా, నెట్‌లో వర్చువల్ అడ్రస్‌తో బ్యాంక్ వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండానే లావాదేవీలు నడపొచ్చు. అంతేకాదు పొదుపు ఖాతా నిల్వపై సంవత్సరానికి ఆరు శాతందాకా వడ్డీని చెల్లించనున్నామని కోటక్ బ్యాంక్ ఈడీ, వైస్ చైర్మన్ ఉదయ్ కోటక్ ప్రకటించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు ఏప్రిల్ 1 నుంచి సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై కనీస బ్యాలెన్స్ ఫీజును వసూలు చేయనున్న సంగతి తెలిసిందే.

మే 21 నుంచి ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్యాకేంద్రం మే 21వ తేదీ నుంచి జూన్ రెండవ వారం వరకు యూజీ, పీజీ కోర్సులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్షల సమన్వయకర్త డాక్టర్ కె. వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష ఫీజు ఏప్రియల్ 12వ తేదీన వరకు చెల్లించవచ్చుని, రూ.100 అపరాద రుసుముతో ఏప్రియల్ 20వ తేదీవరకు, రూ. 500 అపరాద రుసుముతో ఏప్రియల్ నెలాఖరు వరకు ఫీజు చెల్లించవచ్చుని వివరించారు. పరీక్ష ఫీజు వివరాలు, టైమ్ టేబుల్ విశ్వవిద్యా లయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు సూచించారు. విద్యార్థుల గుర్తింపు కార్డులు, హాల్ టికెట్‌లను త్వరలో వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వీరయ్య తెలిపారు.

దేశవ్యాప్తంగా మద్యనిషేదం

లోక్‌సభ గీత డిమాండు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పేదలకు మద్యాన్నినిషేధించాలి, దీని వినియోగంతో నేరాలుపెరుగుతున్నాయని వైసీపీకి చెందినకే గీత జీరో అవర్‌లో లోక్‌సభలో కోరారు. చాలా రాష్ట్రాల్లో ఐదునక్షత్రాల హోటళ్లకు మాత్రమే మద్యాన్ని పరిమితం చేశామని ఆమె గుర్తుచేశారు. ఎంపీల వేతనాలు ప్రోత్సాహకాలు పెంపుపై న్యాయవ్యవస్థ వ్యాఖ్యాలు చేయడంపై కాంగ్రెస్ సభ్యుడు ఎంఐ శనావాస్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ ఎంపీలను కించపరచడాన్ని ప్రభుత్వం నిరోధించాలన్నారు. సుప్రీం కోర్టు కమిటి కూడా జడ్జిల జీతభత్వాలను, పింఛన్ సదుపాయాలను పెంచాలని నిర్ణయించిందని, అయితే ఈ విషయంపై ఎంపీలను కించపరచడం తగదన్నారు. ఆప్ ఎన్నికల్లో గెలిస్తే ఇంటిపన్ను రద్దు చేస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రకటించడంపై బీజేపీ ఎంపీ మీనాక్షి లేఖి మాట్లాడుతూ ఢిల్లీ ప్రభుత్వం ఇంటిపన్ను రద్దుపై నిర్ణయం తీసుకోలేదని, అలాంటి నిర్ణయాలు పార్లమెంటు చేయాలని సభ దృష్టికి తెచ్చారు. తీస్తా నీటి పంపకాల ఒప్పందంలో కేంద్రం పశ్చిమబెంగాల్‌ను పరిగణలోకి తీసుకోకపోవడంతో టీఎంసీ సభ్యుడు సౌగతారాయ్ సభలో నిరసన వ్యక్తం చేశారు.

ఐదుగురు జడ్జిల ధర్మాసనానికి 'ట్రిపుల్ తలాఖ్'

మే 11న విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ : ముస్లింల వివాహ జీవితానికి సంబంధించి ట్రిపుల్ తలాఖ్, బహుభార్యత్వం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ఐదుగురు న్యాయమూర్తులతో రాజ్యాంగ ధర్మాసనాన్ని నియమించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మే 11న విచారణ ప్రారంభంకానున్నట్లు తెలిపింది. వేసవి సెలవుల సమయంలో రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపడుతుందని ప్రధాని న్యాయమూర్తి జేఎస్‌ఖెహర్, న్యాయమూర్తి డి.వై.చంద్ర చూడ్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. కాగా, ముస్లింలలో అటువంటి పద్ధతులకు సంబంధించి సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు న్యాయ వ్యవస్థ వెలుపల పరిధిలోనివని ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు (ఏఐం పీఎల్‌బీ) మార్చి 27న సుప్రీంకోర్టుకు తెలిపింది. ఖురాన్ లిఖించిన మహమ్మద్ చట్టం చెల్లుబాటును కోర్టులు ప్రశ్నించ జాలవని పేర్కొంది. దీనిపై రాజ్యాంగ వ్యాఖ్యానం చేయడానికి ముందు 'న్యాయ నిగ్రహం' అవసరమని తెలిపింది. కాగా ట్రిపుల్ తలాఖ్, బహు భార్యత్వం పద్ధతులకు సంబంధించిన విషయాలను చట్టపరమైన కోణాలు నిర్ణయిస్తాయని సుప్రీంకోర్టు ఇంతకుముందు వ్యాఖ్యాకుముందు అయితే ముస్లింలకు సంబంధించిన ట్రిపుల్ తలాఖ్, బహుభార్యత్వం పద్ధతులను గత ఏడాది అక్టోబర్ 7న కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. తమ భర్తలు ఇతరులను వివాహం చేసుకోవడం లేదా విడాకులకు సంబంధించిన ముస్లిం మహిళ లింగవివక్షను ఎదుర్కొవడాన్ని ప్రశ్నిస్తూ అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసును స్వీకరించింది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటి గుంతలు

న్యూఢిల్లీ : గ్రామీణ ప్రాంతాలలో 23 లక్షల వర్షపు నీటినిల్వల, కృత్రిమ సృష్టి గుంతల నిర్మాణాలు, పట్టణ ప్రాంతాల్లో 88 లక్షల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు లోక్‌సభలో ప్రభుత్వం తెలిపింది. ప్రశ్నోత్తరాల సమయంలో తాగునీటి, పారిశుద్ధ్య శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ మాట్లాడుతూ భూగర్భ జల శాస్త్రవేత్తలు, నిపుణులతో కలిసి 'మాస్టర్ ప్లాన్ ఫర్ ఆర్టిఫిషియల్ రీఛార్జి టు గ్రౌండ్ వాటర్ ఇన్ ఇండియా' పేరుతో ఒక కార్యచరణ పత్రాన్ని కేంద్ర భూగర్భ జల బోర్డు సిద్ధం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్కోలేషన్ ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు, నాలా గట్టులు, ఉప పరితల పద్ధతులు, రీఛార్జి షాఫ్ట్, వెల్ రీఛార్జి వంటి వేర్వేరు నిర్మాణ ప్రతిపాదనలకు సిఫార్సు చేసినట్లు ఆయన వివరించారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యత మెరుగుకు సంబంధించి 35 అభివృద్ధి, పరిశోధన ప్రాజెక్టులను తమ మంత్రిత్వశాఖ నిర్వహించిందన్నారు. తాగునీటిలో ఫ్లోరైడ్, ఆర్సెనిక్, నైట్రేట్, ఐరన్, క్రోమియంలను తొలగించడం లేదా తగ్గించడంతో సహా తాగునీటి నాణ్యత మెరుగుకు చర్యలు చేపడుతున్నట్లు తోమార్ వివరించారు.

రండి బాబూ..రండి..!

టూవీలర్స్‌పై భారీ డిస్కౌంట్లు



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు సంచలన ఆదేశాల నేపథ్యంలో, ఉన్న స్టాక్‌ను విక్రయించేందుకు దేశీయ ఆటో కంపెనీలు ఆగమేఘాల కదులుతున్నాయి. బీఎస్-3 వాహనాలను నిషేధిస్తూ సుప్రీం ఆదేశాలు జారీ చేయడంతో ప్రముఖ టూవీలర్ మేజర్లు భారీ డిస్కౌంట్లను ఆఫర్లను ప్రకటించాయి. డీలర్స్ అందిస్తున్న సమాచారం ప్రకారం మార్కెట్ లీడర్‌హీరో మోటార్ కార్ప్ స్కూటర్లపై రూ.12500, ప్రీమియం బైక్స్‌పై రూ.7500, ఎంట్రీ లెవర్ మోటార్ సైకిల్‌పై రూ.5వేల దాకా తగ్గింపును ప్రకటించింది. అలాగే హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అయితే బీఎస్-3 స్కూటర్లపై కొనుగోలుపై రూ.10వేల డిస్కౌంట్ అందిస్తోంది. స్టాక్ అయిపోయే దాకా లేదా మార్చి 31 దాకా ఆఫర్ వర్తించనున్నట్టు ఇరు కంపెనీలు ప్రకటించాయి. టూవీలర్స్ ఇండ్రస్ట్రీలో ఈ రాయితీలను ఎప్పుడూ చూడలేదని ఆటోమొబైల్ డీలర్స్ ఫెడరేషన్, అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ నికుంజ్ సాంగ్వి చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో డీలర్స్ చర్యలు గురించి అడిగినప్పుడు గడువులోపు సాధ్యమైనన్ని వాహనాలను విక్రయించడంపైనే అంతా దృష్టి పెట్టినట్టు తెలిపారు. కాగా ఏప్రిల్ 1 నుంచి బీఎస్-3 వాహనాలను అమ్మకాలను, రిజిస్ట్రేషన్ నిషేధిస్తూ సుప్రీంకోర్టు బుధవారం తీర్పు చెప్పింది. కాలుష్య నివారణలో భాగంగా తయారీదారుల వాణిజ్య ప్రయోజనాల కంటే ప్రజల ఆరోగ్యం చాలా చాలా ముఖ్యమని సుప్రీం తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే.

ఇంజనీర్లకు కొరవడిన ఉద్యోగాలు : కేంద్రం

న్యూఢిల్లీ : ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగా తగ్గాయని, డిగ్రీలతో బయటికి వచ్చిన తర్వాత వారికి కేవలం 40 శాతం మాత్రమే ప్లేస్‌మెంట్లు లభిస్తున్నాయని కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్ అంగీకరించారు. ఈ పరిస్థితిని మరింత మెరుగుపరిచేందుకు ఏఐసీటీ ఈ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. కనీసం 75 శాతం విద్యార్థులకు సమ్మర్ ఇంటర్‌షిప్స్ ప్రవేశపెట్టాలని ఏఐసీటీ ఈ నిర్ణయించిందని మంత్రి తెలిపారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రానున్న ఐదేళ్లలో దేశంలోని 60శాతం మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు లభించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతోందని అన్నారు. ఇంజనీరింగ్, టీచర్స్ ట్రైనింగ్ కాలేజీల్లో విద్యా నాణ్యతపై సభ్యులు ఆందోళన వ్యక్తంచేవారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) తాజా అధ్యయేట్లు ఉద్యోగాలు పొందుతున్నారని మంత్రి చెప్పారు. రానున్న ఐదేళ్లలో 40 శాతాన్ని పెంచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. బీఈడీ కాలేజీల గురించి మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పడిపోతున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని మంత్రి చెప్పారు. ఉపాధ్యాయుల సంఖ్య, వేతనాలు తదితర వివరాలపై అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వవాఖ ఆదేశించిందని తెలిపారు.

లక్షల ఇళ్లు భూమి మీద కనిపించటం లేదు

- వేలకోట్లు బిల్లులు చేసుకున్నారు
- మండలిలో మంత్రి మృణాళిని

రా.వా.ప్రతినిధి-అమరావతి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేలకోట్లు ఖర్చు పెట్టి లక్షల ఇళ్ళు కట్టినట్లు కాగితాల మీద ఉందని, అవి భూమిపైన లేవని, కోట్లకు కోట్లు బిల్లులు చేసుకొని అప్పటి నేతలు స్వాహా చేశారంటూ గృహ నిర్మాణశాఖా మంత్రి కిమిడి మృణాళిని మండలిలో ప్రకటించారు. వైసీపీ సభ్యుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు ఆమెసమాధాన మిచ్చాడు. అదే సమయంలో టీడీపీ సభ్యుడు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. అందుకు సమాధానంగా మంత్రి మృణాళిని కాంగ్రెస్ హయాంలో అక్రమాలు జరిగాయని, కొందరిపై చర్యలు కూడా తీసుకున్నామని చెప్పారు. 2014 మార్చి నుండి 2016 డిసెంబర్ వరకు, 4,77,903 గృహాలు మంజూరు చేశామని, వాటిలో కేంద్ర ప్రభుత్వం 2,68,733, రాష్ట్ర ప్రభుత్వం 2,09,170 మంజూరు చేశాయన్నారు. ప్రస్తుతం పేదలకు మంజూరు చేసిన గృహాలు నిర్మిస్తున్నామన్నారు. ఈ ఏడాది 7,89,695 ఇళ్ళు మంజూరు చేయగా, గ్రామీణ ప్రాంతాలకు మరో నాలుగు లక్షల ఇళ్ళు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ కేటాయించిన ఇళ్ళ వివరాలతో పాటు హుదూద్ తుపాను సమయంలో నాలుగు లక్షల ఇళ్ళు కట్టిస్తామన్నారు, దాతల ద్వారా కూడా నిర్మిస్తామన్నారు, దాతల వద్ద తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది అని ప్రశ్నించారు. హుదూద్ తుపాను సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు 9,175 గృహాలను సీఎం మంజూరు చేశారని, వీరిలో ఇన్ఫోసిస్, ఈనాడు, బెల్ మరికొన్ని ప్రముఖ కంపెనీలు స్వయంగాను బాధితులకు ఇళ్ళుకట్టించి ఇస్తామన్నారని, మొత్తం 480 కోట్లకుగాను సగం రాష్ట్ర ప్రభుత్వం, భరిస్తుండగా, మిగతా సగం దాతలు భరిస్తున్నారన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కూడా గృహాలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇదే అంశంపై సభ్యుడు డొక్కామాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుడిసెరహిత గ్రామాలు ఉండాలని, అందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.

మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

వివిధ కోటాల నుంచి ఎమ్మెల్సీలుగా ఎన్నికైన 13 మంది సభ్యులు గురువారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. నారా లోకేష్ ఒక్కరే ఛైర్మన్ చక్రపాణి ఛాంబర్‌లోనూ, మిగతా 12 మంది మండలిలోనూ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన విఠపు బాలసుబ్రమ్మణ్యం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు.

రా.వా.ప్రతినిధి ; (అమరావతి) : వివిధ కోటాల నుండి ఎమ్మెల్సీలుగా ఎన్నికైన 13 మంది సభ్యులు పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ ఒక్కరే ఛైర్మన్ చక్రపాణి ఛాంబర్‌లో పదవీ ప్రమాణస్వీకారం చేయగా, వివిధ పార్టీలకు చెందిన మిగిలిన 12 మంది సభ్యులు మండలిలో ప్రమాణస్వీకారం చేశారు. నారా లోకుష్ ముందుగానే నిర్ణయించుకున్న ముహూర్తం ప్రకారం 9.45కు ఆయన చేత మండలి ఛైర్మన్ చక్రపాణి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత సభ ప్రారంభమైన వెంటనే టీడీపీ సభ్యులు బచ్చుల అర్జునుడు, జి.దీపక్‌రెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, కరణంబలరామ్, బిటెక్ రవి, పోతుల సునీత, వైసీపీ సభ్యులు ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని), గంగుల ప్రభాకర్‌రెడ్డి, వెన్నపూస గోపాల్ రెడ్డి, పీగీఎఫ్ సభ్యులు కత్తి నరసింహారెడ్డి, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ సభ్యుడు పివిఎన్. మాధవ్‌లు అక్షరక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు. దీపక్ రెడ్డి ఒక్కరే ఆంగ్లంలో ప్రమాణం చేయగా, మిగిలిన 12 మంది సభ్యులు తెలుగులో ప్రమాణం చేశారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్సీ విఠపు : కాగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పీడీఎఫ్‌కు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యం సాయంత్రం ఛైర్మన్ చక్రపాణి ఛాంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. బాలసుబ్రహ్మణ్యం మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్సీగా మండలిలో అడుగుపెట్టారు.

లోకేష్‌కు అభినందనల వెల్లువ : ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసేందుకు లోకేష్ ఉదయం 9.25కే శాసనసభ ప్రాంగణానికి చేరుకున్నారు. తొలుత ఆయనకు తెలంగాణ టీడీపీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రులు కామినేని, ప్రత్తిపాటి, మాణిక్యాలరావు , రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, వేణుగోపాలరెడ్డి, పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండలిలో ప్రవేశించగానే ఉపముఖ్యమంత్రి కెఈ.కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, యనమల రామ కృష్ణుడు, మృణాళిని, గంటా శ్రీనివాసరావు, రావెల కిషోర్ బాబు, పరిటాల సునీతలతో పాటు సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, ఇతర టీడీపీ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ, పీడీఎఫ్ సభ్యులందరూ లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కరణం, డొక్కాను ఆశీర్వదించిన చక్రపాణి : ఎంపీగా, ఎమ్మెల్యేగా పనిచేసిన కరణం బలరామ్‌కృష్ణమూర్తిని , మంత్రిగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించిన డొక్కా మాణిక్యవరప్రసాద్‌ల పట్ల మండలి ఛైర్మన్ చక్రపాణి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కరణం బలరామ్‌కు రాజ్యాంగం కాపీని ఇస్తూ ఎన్నిసార్లు గెలిచారు. అంటూ తలపై చేయివేసి ఆశీర్వదిస్తూ పలకరించారు. అలాగే మాణిక్య వరప్రసాద్‌ను చూపి సీనియర్‌వి వచ్చావు అంటూ రాజ్యాంగప్రతిని అందచేసి కొత్త సభ్యుల్లో తొలిసారి మాట్లాడే అవకాశం ఇచ్చారు. అలాగే మాజీ శాసన మండలి సభ్యుడు స్వర్గీయ పివి. చలపతిరావు తనయుడు పివిఎన్. మాధవ్‌కు కూడా మాట్లాడే అవకాశం ఇస్తూ మీ నాయన రద్దయిన మండలి సభ్యుడుగా ఉండేవారు అన్నారు.

కౌగిలించుకొన్న పోతుల, పరిటాల :ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన పోతుల సునీత, నారాలోకేష్, మంత్రులు ఇతర సీనియర్ సభ్యులకు అభివాదం చేసు కొంటూ మంత్రి పరిటాల సునీత వద్దకు వెళ్ళి నమస్కరించు గానే సునీత లేచి పోతుల సునీతను కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

అర్థవంతమైన చర్చలు జరపండి - ఛైర్మన్ చక్రపాటి : ప్రజోపయోగ, ఆదర్శవంతమైన ఆలోచనలతో అర్థవంతమైన చర్చలు జరిపి భావిప్రజా ప్రతినిధులకు మార్గ దర్శకంగా నిలవాలని, స్వప్రయోజనం కోసం మాట్లాడ వద్దని, అలాగే అధికార యంత్రాంగాన్ని ఇబ్బంది పెట్టవద్దని మండలి ఛైర్మన్ సి.చక్రపాణి మండలిలో కొత్తగా వచ్చిన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశమిచ్చారు.

కౌన్సిల్‌లోకి వచ్చి వెళ్ళిన శత్రుచర్ల : ఉత్తరాంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన శత్రుచర్ల విజయరామరాజు నేరుగా శాసనమండలిలోకి వచ్చి సీట్లో కూర్చున్నారు. ఇది గమనించిన కౌన్సిల్ అధికారులు ప్రమాణస్వీకారం చేసే వరకు కౌన్సిల్ హాలులోకి రాకూడదని చెప్పటంతో శత్రుచర్ల వెంటనే బయటకు వెళ్లిపోయారు.

పారిశుధ్య కార్మికుల డ్యూటీల్లో జబ్లింగ్ విధానం

ఛైర్మన్ చిక్కాల

రా.వా.ప్రతినిధి,అమలాపురం-ఏ.తేజ : అమలాపురం పురపాలక సంఘ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాకరావు అధ్యక్షతన పురపాలక సంఘ సమావేశపు హాలులో జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలపై సమావేశంలో ప్రస్తావించారు. పట్టణ పరిధిలో రెగ్యులర్ పారిశుధ్య కార్మికులు ఆదివారం సెలవు కావడం వలన పలు సమస్యలు వస్తున్నాయని టిడిపి కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు అన్నారు. మేస్త్రీల పనితీరు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రతిపక్షనే చెల్లుబోయిన శ్రీనివాస్ సూచించారు. ఏళ్ళ తరబడి మేస్త్రీలు ఎకే డివిజన్‌లో పనిచేయడం వలన అనేక సమస్యలు వస్తున్నాయని వివరించారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ మేస్త్రీల డ్యూటీలకు సంబంధించి జబ్లింగ్ విధానాన్ని అవలంబించనున్నట్లు తెలిపారు. ఉదయం 7.30 గంటలకు మస్తరు బయట పనులకు వెళ్ళిపోతున్న పారిశుద్య కార్మికులపై దృష్టి పెట్టామని ఇకపై అటువంటి సమస్యలు లేకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. శ్రీరామపురం వెళ్ళే రోడ్డులో వాటర్ పైపులైన్ కోసం తీసిన గోతులను ఇంతవరకు పూడ్చలేదని, అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై జూనియర్ ఇంజనీర్ రవి మాట్లాడుతూ త్వరలో గోతులు పూడ్చివేస్తామని సమాధానం చెప్పారు. వాటర్ వర్క్స్ విభాగంలో ట్రాక్టర్ డ్రైవర్ లేకపోయినప్పటికీ రూ.70వేలు బిల్లు డ్రా చేసేందుకు ఎందుకు చర్యలు తీసుకున్నారని స్వతంత్ర్య కౌన్సిలర్ దొమ్మేటి రాము ప్రశ్నించారు. దీనిపై ఛైర్మన్ స్పందించి తక్షణమే ఆ బిల్లును నిలుపుచేయాలని ఆదేశించారు. స్వచ్ఛా భారత్ కార్యక్రమంలో పురపాలక సంఘాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన ఛైర్మన్ వినాయకరావును అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి, స్వతంత్ర కౌన్సిలర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పురపాలక సమావేశంలో కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

అత్యవసర డేటా సేకరణకు

రైల్వే 'వన్-ఐసీటీ'

- అన్ని రకాల నిర్వహణలకు సమగ్ర సాఫ్ట్‌వేర్
- ప్రయాణీకుల, సరకు రవాణా సేవల మెరుగే లక్ష్యం

న్యూఢిల్లీ : వేగంగా సాధ్యమైన సమయంలో డేటా కోసం ఒక సమగ్ర సాఫ్ట్‌వేర్‌తో భారతీయ రైల్వేలు పటిష్టం కానున్నాయి. ప్రయాణీకుల రిజర్వేషన్, సరకు రవాణా రైళ్ల రాకపోకలు, ఆస్తుల నిర్వహణ వంటి రైల్వేలకు సంబంధించిన వేర్వేరు నిర్వహణా కార్యక్రమాలను సాఫ్ట్‌వేర్ పరిధిలోకి తీసుకురానున్నది. వచ్చే ఐదేళ్ల కాలానికి సుమారు రూ.5వేల కోట్లతో 'వన్-ఐసీటీ' పేరుతో అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నది. రైల్వేలకు అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలను ఇది పూర్తిగా నిర్వహించేలా ఇది ఉంటుందని రైల్వే మంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెలిపారు. ప్రయాణికుల సంతృప్తికరమైన సేవలు, మెరుగైన అంతర్గత నిర్వహణ, మార్కెట్‌తో సరకు, సేవలకు సంబంధించి మెరుగైన అనుసంధానం కోసం డిజిటల్ పరిజ్ఞానం వినియోగంగా ఈ సాఫ్ట్‌వేర్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'వేర్వేరు ప్రయోజనాల కోసం రైల్వేల ద్వారా అత్యాధునిక విస్తారమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నారు. తొలిసారి సింగిల్ విండో వ్యవస్థ వంటి ఒక సమగ్ర సాఫ్ట్‌వేర్‌తో మేము ముందుకు సాగుతాం' అని ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న అధికారి తెలిపారు. రైల్వేలకు చెందిన వ్యయ విశ్లేషణ, హాజరు, ఖాతాలు, ఆస్తులు, భూమి, వైద్య నిర్వహణలతో సహా అన్ని అంశాలు 'వన్-ఐసీటీ'లో ఇమిడి ఉంటాయి. రైల్వేలు మరిన్ని రైళ్లు నడిపేందుకు, మరింత రవాణా సేవలు, ప్రయాణికులకు మంచి సేవల ఏర్పాటు, ఆదాయాల పెంపుదల, కార్యకలాపాలను మరింత సురక్షితంగా నిర్వహించడం కోసం సహాయపడేలా మెరుగైన సామర్థ్యం, ఆస్తుల వినియోగాన్ని సాఫ్ట్‌వేర్ నిర్వహిస్తుంది. వాస్తవ సమయంలో ఒకే మూలం నుంచి ఆటోమేటిక్‌గా డేటా సేకరణ, ఆధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రపంచస్థాయి వ్యాపార విశ్లేషణలు, ఉత్తమ తరగతి సాంకేతిక

పరిజ్ఞానం సహాయంతో 'ఐఆర్-వన్‌ఐసీటీ' వేదిక ద్వారా రైల్వేల నిర్వహణ ఉంటుందని మంత్రిత్వ శాఖ అధికారి వివరించారు. కాగా ఈ ప్రజారవాణా వ్యవస్థ తన ఐటీ వ్యయాన్ని 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.336 కోట్ల నుండి 2017-18లో రూ.513 కోట్లకు పెంచింది.

అమరావతిలో అన్నీ బ్లాక్ టాప్ రోడ్లే!

- సిమెంట్‌తో కాలనీల అంతర్గత రహదారులు
- భూమిలేని నిరుపేదలకు నెలవారీ ఫించన్లు
- సీఆర్‌డీఏ 9వ సమావేశం కీలక నిర్ణయాలు

రా.వా.ప్రతినిధి-అమరావతి : రాజధాని ప్రాంతంలో భూసమీకరణ గ్రామాల పరిధిలోని భూమిలేని నిరుపేదలకు నెలవారీ ఫించన్లు బ్యాంకుల్లో జమ చేయాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ 9వ సమావేశం నిర్ణయించింది. మధ్యాహ్నం శాసనసభ ప్రాంగణంలోని సీఎం కార్యాలయంలో సీఆర్‌డీఏ జరిగింది. రాజధానిలోని కాలనీల రహదారులు, ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. అమరావతిలో నిర్మించబోయే రహదారుల ప్రమాణాలు, నాణ్యత విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులను ఆదేశించారు. రాజధానిలోని అన్ని రహదారుల నిర్మాణం అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్లుగా వుండాలని సీఎం స్పష్టం చేవారు. రహదారుల పనులను చేపట్టే నిర్మాణ సంస్థలను నిశితంగా పరిశీలించాలని, నిర్ణయించిన ప్రమాణాల మేరకు వారు పనులు చేస్తున్నారా? లేదా అనేది ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని చెప్పారు. రహదారుల నాణ్యత విషయంలో ఆస్ట్రేలియా నుండి రప్పించిన అత్యంత అధునిక వ్యక్తులు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, రాజధాని రహదారుల విషయంలో కూడా వీటిని వుపయోగించాలని సూచించారు. పనుల్లో నాణ్యత, ప్రమాణాలు ఏమేరకు వున్నాయో సలహా సంప్రదింపుల సంస్థలు, నిపుణులు, ఉన్నతాధికారులు సమన్వయంతో వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి వుంటుందని చెప్పారు. రాజధానిలో ఏ నిర్మాణంలో లోపం కనిపించినా సంబంధిత నిర్మాణ సంస్థపై ఆలోచించకుండా చర్య తీసుకోవాలని స్పష్టం చేశారు. రహదారులను క్యూరింగ్ చేయడంలో సైతం కొత్త తరహా మెకానిజం రంగ ప్రవేశం చేసిందని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ నుల్లోనూ దీన్ని ప్రవేశపెట్టాలని గుర్తు చేశారు. ఎక్కడికక్కడే శీతలీకరణ ప్లాంట్లు పెట్టి 13 డిగ్రీల ఉష్ణోగ్రతల దగ్గర సిమెంట్ మిక్సింగ్ చేస్తున్నారని, ఈ పద్ధతిలో కట్టడానికి మరింత బలం చేకూరుతుందని చెప్పారు. రాజధానిలో నిర్మించే కాలనీల రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా నిర్మిస్తున్నామని



సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. కాలనీల రోడ్లు మినహా మిగిలిన అన్ని రహదారులను బ్లాక్ టాప్ రోడ్లుగా నిర్మిస్తున్నామని తెలిపారు. కాలనీ అంతర్గత రహదారులను 15.5, 17 మీటర్ల రహదారులుగా నిర్మించనున్నట్లు వివరించారు. పరిపాలన నగరం నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని ఇప్పటికే రిజర్వ్ చేసివుంచామని చెప్పారు. ఈ సమావేశంలో పురపాలక మంత్రి పి.నారాయణ, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, మౌలిక సదుపాయాల ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికాల వలవన్, సుమితా దావ్రా, రవిచంద్ర పాల్గొన్నారు.

బిగ్‌సిలో వినూత్న ఆఫర్లు

హైదరాబాద్ : మొబైల్ రిటైల్ విక్రయరంగ సంస్థ బిగ్ సి వినూత్న ఆఫర్లును ప్రకటించింది. ఎంపిక చేయబడిన మొబైల్స్ కొనుగోళ్లపై చక్కని, విలువైన బహుమతులు అందజేయనున్నట్లు బిగ్ సి ఫౌండర్, సీఎండీ బాలుచౌదరి తెలిపారు. రూ.2999 విలుగల లోబో షూస్, రూ.2510 విలువగల సింగర్ మిక్సర్, రూ.6900 విలువగల సింగర్ ఎయిర్ కూలర్,రూ.1099 విలువగల ల్యాప్‌టాప్ బ్యాగ్‌లను ఎంపికచేయబడిన మొబైల్ కొనుగోళ్లపై ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ప్రతి పండుగలను, పర్వదినాన్ని పురస్కరించుకొని వినూత్న ఆఫర్లు, బహుమతులను అందజేయడం బిగ్ సి ఆనవాయితీ అని తెలిపారు. తమ షోరూంలో మొబైల్స్ కొనుగోళ్లపై 0 శాతం వడ్డీ,0 శాతం డౌన్ పేమెంట్, 0 శాతం ప్రాసెసింగ్ ఫీ లాంటి ఆకర్షణీయమైన రుణ సదుపాయాన్ని అందజేస్తున్నామన్నారు. బాలీవుడ్ సినీతార మన్నారు చోప్రా మాట్లాడుతూ బిగ్ సి అందిస్తున్న ఆఫర్లు నిజంగా విశేషమైనవని, వినూత్నమైనవని, మొబైల్స్ కొనుగోళ్లపై ఇలాంటి ఆఫర్లును అందించడం తాను ఎక్కడా చూడలేదని తెలిపారు.

ఎస్టీఐ చార్జీల మోత

- మూడు విద్‌డ్రాయిల్స్ వరకు ఉచితం...
- మెట్రోల్లో కనీస మొత్తం రూ.5 వేలు...
- మూడు డిపాజిట్లు దాటితే రూ.50 అదనపు చార్జి...

న్యూఢిల్లీ : కనీస మొత్తాలను నిర్వహించని అకౌంట్ల విషయంలో జరిమానా విధించే విధానాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభించింది. మెట్రో నగరాల్లోని బ్యాంక్ శాఖల్లో ఐదువేల రూపాయల్ని అకౌంట్లలో కనీస మొత్తంగా ఉంచాలి. ఐదేళ్ల విరామం తరువాత ఈ కొత్త విధనాన్ని ఎస్‌బీఐ అమలుచేస్తోంది. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ కలిగివున్నవారు నెలకు మూడుసార్లు మాత్రమే డబ్బును ఉచితంగా డిపాజిట్ చేసుకునే అవకాశం

ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం

నోరు మెదపని ఉద్యోగ సంఘాలు

రవాణాశాఖ ఉపకమిషనర్ మీరా ప్రసాద్ గొడవను ఆపాలంటూ కేశినేని నానికి దండం పెట్టవలసి రావడం ఈ రాష్ట్ర ఉద్యోగుల దౌర్భాగ్య స్థితికి అద్దం పడుతోంది.

డీసీపీ పాల్‌రాజ్ వీరందరినీ బ్రతిమిలాడి, అతికష్టంమీద సీపీ గౌతంసవాంగ్ దగ్గరకు తీసుకెళ్లి గొడవను సర్థిచెప్పకపోతే పరిస్థితి మరింత తీవ్రంగా ఉండేదనడంలో సందేహం లేదు.

ఏది ఏమైనా ఉద్యోగులు అక్రమాలకు పాల్పడితే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో నిబద్ధతతో ఉద్యోగబాధ్యతలు నెరవేర్చే వారికి భరోసా నివ్వడం కూడా అంతే అవసరమని ప్రభుత్వం గుర్తించాలి.

గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజల వద్దకే పాలన కార్యక్రమంలో సాధారణ ప్రజలెవరైనా వచ్చి మాకు పలానా పనిచేయలేదని ఎవరైనా వచ్చి అనగానే సంబంధిత అధికారిని పిలిచి వెంటనే సస్పెన్షన్ ఉత్తర్యులు టైపు చేయించి ఇచ్చేవారు. ఈ హఠాత్పరిమాణానికి అధికారులు బీపీ వచ్చి ఆసుపత్రుల్లో చేరడమో లేదంటే గుండెనొప్పితో మృతి చెందడమో జరిగేది. ఆయన ఏ జిల్లాల్లో ఏ కార్యక్రమానికి వస్తానన్నా అధికారులకు చెమటలు పట్టేవి. అంత నిరంకుశత్వంగా ఉండేది ఆ పాలన... అసలు ఏం జరిగింది ఎందుకు జరిగింది ?తప్పొప్పులు ఎక్కడ జరిగాయి ? జీవోల్లో ఏముంది ? లాంటి ప్రశ్నలు ఉండేవి కావు. జస్ట్ అధికారులదే తప్పంటూ నాయకులంతా తప్పించుకునే వారు. పరిపాలన అపసవ్యతపై ప్రజల దృష్టి మరల్చకుండా ఉండేందుకు రక్షణ కవచంగా ఉద్యోగస్తులను చంద్రబాబు ఉద్యోగులను వాడుకునేవారు. దీంతో ఉద్యోగస్తులంతా తెలుగుదేశం పార్టీకి దూరం అయ్యారు. రెండు దఫాలు పార్టీని అధికారంలోకి రానీయకుండా చేసిన కారణాల్లో ఇది ఒకటి. 2014లో జరిగిన ఎన్నికల్లో మాత్రం జరిగిన తప్పు తెలుసుకున్నా ...ఉద్యోగుల జోలికి రాను...ఇకపై ఉద్యోగుల విషయంలో కల్పించుకోను అని పదేపదే.. చెబితే నమ్మిన ఉద్యోగులు ఓట్లు వేశారు. దానికి ప్రతిగా వారి పరిస్థితి ఘోరంగా తయారైంది. ఇప్పుడు చంద్రబాబుకు బదులుగా తెలుగు తమ్ముళ్లు ఆ కొరతను తీరుస్తూ ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారు. అందుకు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం . తెలుగుదేశం ప్రభుత్వం రాంగానే ముందు బలయ్యింది ఎమ్మార్వో వనజాక్షి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని ఆమె తీసుకున్న నిర్ణయం ఆమెపై అఘాయిత్యం జరిపేలా చేసింది. ఎమ్మార్వోస్థాయి మహిళా అధికారిపై ఒక ఎమ్మెల్యే చేయిచేసుకున్నాడంటే ఎంత దారుణం.. నిబద్ధత గల ఉద్యోగులకు భరోసా ఇవ్వాల్సింది పోయి ముఖ్యమంత్రి దుందుడుకు వాది అయిన చింతమనేని ప్రభాకర్‌ను వెనకేసుకొచ్చినప్పుడే రాష్ట్ర ఉద్యోగులకు తమ పరిస్థితి తెలిసి వచ్చింది. అప్పటి నుంచి ఆ ప్రహసనం కొనసాగుతూనే ఉంది. మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు తనను బూటు కాలితో తన్నాడని ఆర్ అండ్ బీ దళిత మహిళ కొరపాన కల్యాణి డీఐజీకి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆ మహిళ ఎంతవరకు న్యాయం పొందుతుందో ఎస్సీ, ఉద్యోగ సంఘాలు ఆమెకు ఏ మాత్రం సహకరిస్తాయో వేచి చూడాల్సిందే..





అర్థంపర్థంలేని వీడియో కాన్ఫరెన్స్‌లకు, పనిచేసే..లేదా చేయించడానికి వెలుసుబాటు లేకుండా చెప్పిందే చెప్పి తల బొప్పికట్టించే వారినుంచి రాష్ట్రంలోని 10 మందికి పైగా ఐఏఎస్‌లు కేంద్ర సర్వీసుల పేరుతో పలాయనం చిత్తగించారు. ప్రస్తుతం ఉన్నవారిలో ఎప్పుడు కేంద్ర నుంచి పిలుపు వస్తుందా వెళ్లిపోదాం అని చూసే వారే ఎక్కువ. ఇలా తెలుగుదేశం ప్రభుత్వంలో ఉద్యోగులంటే తమ సేవకులని, వాళ్లు ఎక్కడ నుంచో వచ్చి కేవలం ఉద్యోగం చేసుకుంటారని వారిని ఏం చేసినా దిక్కూమొక్కూ ఉండదని నాయకుల్లో ముద్రపడిపోయింది. ఎందుకంటే వనజాక్షికి అవమానం జరిగినప్పుడు రెవెన్యూ సంఘాలు నోరు మెదపకపోవడం అందుకు కారణం. మట్టితవ్వకాల్లో , రాజధాని భూముల విషయంలోనూ అధికారులూ, ఉద్యోగులను ఉద్దేశించి ప్రత్తిపాటి పుల్లారావు అసభ్యంగా మాట్లాడినా ఉద్యోగసంఘాల మౌనం దాల్చడం అధికార పార్టీకి కలసి వచ్చింది.

నాలుగు రోజుల క్రిందట విజయవాడ బందరు రోడ్డులో రోడ్డురవాణా సంస్థ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి బాలసుబ్రమణ్యంపై అధికారపార్టీ ఎంపీ నాని, ఎమ్మెల్యే బోండా ఉమ, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నలు నడిరోడ్డుమీద నిలబెట్టి నోరు చేసుకోవడం, బోండా ఉమ ఒక స్టేజ్‌లో బాలసుబ్రమణ్యంపైకి రావడం గమనించి అడ్డుగా వచ్చిన గన్‌మెన్‌పై చేయివిసరడం రాజకీయనాయకులు అధికార గర్వానికి పరాకాష్ట కాగా, రవాణాశాఖ ఉపకమిషనర్ మీరా ప్రసాద్ గొడవను ఆపాలంటూ కేశినేని నానికి దండం పెట్టవలసి రావడం ఈ రాష్ట్ర ఉద్యోగుల దౌర్భాగ్య స్థితికి అద్దం పడుతోంది.కమిషనర్ ఎంపీకి సారీ చెప్పాలంటూ బుద్దావెంకన్న హెచ్చరించడం, దానికి నేనేందుకు సారీ చెప్పాలి నేను నోరు తెరిస్తే చాలా విషయాలు బయటకు వస్తాయనడం గమనించాల్సిన అంశం. ఈ సమయంలో డీసీపీ పాల్‌రాజ్ వీరందరినీ బ్రతిమిలాడి, అతికష్టంమీద సీపీ గౌతంసవాంగ్ దగ్గరకు తీసుకెళ్లి గొడవను సర్థిచెప్పకపోతే పరిస్థితి మరింత తీవ్రంగా ఉండేదనడంలో సందేహం లేదు.

> ఏది ఏమైనా ఉద్యోగులు అక్రమాలకు పాల్పడితే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో నిబద్ధతతో ఉద్యోగబాధ్యతలు నెరవేర్చే వారికి భరోసా నివ్వడం కూడా అంతే అవసరమని ప్రభుత్వం గుర్తించాలి.

మంత్రులకు వాటాల్లో తేడాలొచ్చి గొడవలు పడుతున్నారంటూ వార్తలు వచ్చిన చాలా సందర్భాల్లో పార్టీ పరువు తీయవద్దు అంటూ సీరియస్‌గా వార్నింగులు ఇచ్చే ముఖ్యమంత్రి ఈ విషయంపై తమ పార్టీ నాయకులను ఎందుకు బహిరంగంగా హెచ్చరించలేదో ?

దాదాపు రెండు దశాబ్దాల పాటు కష్టించి, చదువుల్లో మేటిగా రాణించి, ఉద్యోగం సాధించడం కోసం అహరహం కృషి చేసి ఉద్యోగాలు తక్కువ అభ్యర్థులు ఎక్కువైన ఈ దేశంలో అత్యున్నత స్థాయికి చేరుకొన్న ఉద్యోగులను అవమానించడం అమానుషం.. కేవలం 5ఏళ్ల కాలానికే అంత పొగరును చూపుతుంటే 30 ఏళ్ల సర్వీసులో వాళ్లు ఎంతమందిని ఉద్యోగులు ఎదుర్కొంటారో తెలుసుకొని ప్రవర్తించడం నేర్చుకోవాలి ఈనాటి నాయకులు...

మంత్రులకు వాటాల్లో తేడాలొచ్చి గొడవలు పడుతున్నారంటూ వార్తలు వచ్చిన చాలా సందర్భాల్లో పార్టీ పరువు తీయవద్దు అంటూ సీరియస్‌గా వార్నింగులు ఇచ్చే ముఖ్యమంత్రి ఈ విషయంపై తమ పార్టీ నాయకులను ఎందుకు బహిరంగంగా హెచ్చరించలేదో ?

ప్రభుత్వం గూండాగిరిపై చర్యలు తీసుకోకుండా మేనేజ్ చేశామనుకుంటే అది చాలా తప్పు.. ఎందుకంటే ఈ అవమాన భారం ఉద్యోగుల మష్కిస్తంలో నిరువుకప్పిన నిప్పులా ఉంది. వారు ఈ దాడులను అధికారులు తీవ్రంగానే తీసుకుంటున్నారు,అయితే సమయం వచ్చినప్పుడు ఖచ్చితంగా వారు ప్రతిస్పందిస్తారు.

ఈ విషయంలో ఉద్యోగ సంఘాలు మరింత సంఘటితంగా పనిచేయాలి. లేదంటే ఉద్యోగస్తులంటే ఏం తిట్టినా పర్వాలేదు.. ఏం చేసినా అడిగేవారుండరని చులకన భావం ఇంకా పెరిగిపోతుందనడంలో సందేహంలేదు. కలసికట్టుగా పోరాడితే ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా అడ్డుకున్నవారవడంతో పాటు రాష్ట్రంలో ఉద్యోగుల ప్రతిష్ట పెంచినవారవుతారు.

-ఖాన్

వేంకటేశ్వరుని ఆలయంలో పంచాగ శ్రవణం

రా.వా.ప్రతినిధి,అమలాపురం –ఏ.తేజ : శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో ఉగాదిని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి రామస్వామి(దత్తుడు) ఆధ్వర్యంలో ఉపద్రష్ట శ్రీరామ్మూర్తి పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మెట్ల రమణబాబులు ఉపద్రష్ట శ్రీరామ్మూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు, వైస్‌చైర్‌పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ అల్లాడ సోంబాబు, పురపాలక టిడిపి విప్ నల్లా స్వామి, ధర్మకర్తల మండలి సభ్యులు బసవా సింహాద్రి, రేపాక సత్యనారాయణ, ఆచంట మూలాస్వామి, ఎస్.గణేష్, తోట విశ్వేశ్వరరావు, పివిఎస్ఎన్.ఆచార్యులు, పేరూరి విజయలక్ష్మి, ఈవో వివివిఎస్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

త్యాగనిరతికి మారుపేరు నర్సింగ్ వృత్తి

సెయింట్ ఆన్స్ సంస్థల సుపీరియర్ జనరల్ ఆంథోనమ్మ

రా.వా.ప్రతినిధి – అమరావతి : నర్సింగ్ వృత్తి త్యాగనిరతికి మారుపేరు సెయింట్ ఆన్స్ సంస్థల సుపీరియర్ జనరల్ రెవరండ్ మదర్ ఆంథోనమ్మ పైరెడ్డి అన్నారు. రోగులకు సేవ చేసే మహత్తర అవకాశం భగవంతుడు నర్సులకు ఇచ్చిన వరమని చెప్పారు. స్థానిక చౌడవరం సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల 12వ కాన్వకేషన్, 16వ నూతన బ్యాచ్ ల్యాంప్ లైటింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు కరస్పాండెంట్ సిస్టర్ ఉషారాణి అధ్యక్షత వహించారు. ఆంథోనమ్మ మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ మధర్‌థెరిస్సా రోగులకు, అనాథలపాలిట దైవ దూతలుగా కీర్తి గడించారన్నారు. నర్సింగ్ వృత్తి అన్ని వృత్తుల కంటే భిన్నమైందని, త్యాగపూరితమైందని గ్రహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ పాల్ ట్రిజా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సెయింట్ ఆన్స్‌నర్సింగ్ కళాశాల క్రమశిక్షణతో కూడిన నర్సింగ్ పట్టభద్రులకు శిక్షణ ఇచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్ అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కారాక్రమంలో రెవరెండ్ సిస్టర్ తర్నమేరి, రెవరెండ్ సిస్టర్ సిసిలి థామస్, ఫాదర్ పి.థామస్,ఫాదర్ పి.సాగర్, సిస్టర్ లీనా, సిస్టర్ మరసెల్లా, మరియరాణి, అశ్విని, వినోదినని తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో 'అపరిచితుడు'

తమిళ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో విడుదలైన అపరిచితుడు సినిమా అందరికీ తెలుసు.. ఇప్పుడు చెప్పబోయేది అసెంబ్లీలో అపరిచితుడు గురించి... ఆయన చంద్రబాబుకు వీర విధేయుడు. అసెంబ్లీలో చంద్రబాబు సమక్షంలో అచ్చంగా టీడీపీ నేత తరహాలో వ్యవహరిస్తుంటారాయన. ముఖ్యమంత్రి సభలో లేకపోతే మాత్రం నిజాయితీకి మారుపేరుగా నీతులు వల్లించేస్తుంటారు. ఆయన తీరుతో అధికార, విపక్షాలు భలే ఇబ్బందులు పడుతుంటాయి. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రోజా సస్పెన్షన్ వ్యవహారంలో, అధికార పార్టీకి పూర్తిగా వత్తాసు పలికిన ఆయన, ఆ వెంటనే, 'ఏడాది సస్పెన్షన్ మంచిది కాదు.. సస్పెన్షన్ విషయంలో పునరాలోచన చేయాలి..' అన్నారాయన. ఆ వెంటనే, 'ఇలాంటోళ్ళను సస్పెండ్ చేయడమే మంచిది..' అని నినదించారు.ఈ 'అపరిచితుడికి' ఇంతకంటే ఉదాహరణ ఏం కావాలి ?

అధికార పార్టీకి చెందిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే బోండా ఉమ, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఐపీఎస్ అధికారి అయిన బాలసుబ్రహ్మణ్యంపై దాడికి యత్నించి, అడ్డువచ్చిన సెక్యూరిటీపై దాడి చేయడం తెల్సిన విషయమే. ఈ వ్యవహారంపై స్పందించిన ఆయన 'దాడిని ఖండిస్తూనే, ముఖ్యమంత్రి దాడికి యత్నించినవారిని మందలించడం శుభపరిణామం' అన్నారు. ఇంకోపక్క, దాడిని ఖండిస్తూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన ఆందోళనకు మద్దతిచ్చారు. దాడికి యత్నించినవారిపై చర్యలు తీసుకోవాల్సిందేననీ, ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించాలని డిమాండ్ చేసేశారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అమరావతిలో ఎలాగుంది అంటే అద్భుతం అన్నారు. రికార్డు సమయంలో, అత్యద్భుతంగా అమరావతిలో అసెంబ్లీని నిర్మించేశామని చంద్రబాబు చెప్పడం, దానికి అపరిచితుడు బాకా ఊదడం జరిగిపోయిన విషయం అయితే ప్రస్తుతం మనస్సు మారింది, అసెంబ్లీని కట్టమంటే, స్కూలు భవనంలా కట్టేశారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు

రాజకీయంగా కలకలం సృష్టిస్తున్నాయి. అసెంబ్లీలో ఆరుగురు మంత్రులకు ఓ బాత్రూమ్ మాత్రమే ఉందని ఆయన ఫిర్యాదు చేశారు. అంతేకాదు , ఢిల్లీ నుంచి ముఖ్య నేతలెవరైనా అసెంబ్లీకి తీసుకెళ్ళమంటే తమ పరువు పోయేలా వుందనీ, తమ కార్యాలయం అష్టవంకర్లు తిరిగి వుందనీ, మొత్తం తమ కార్యాలయం ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ బాత్రూమ్ అంత కూడా లేదని ఆయన చేసిన విమర్శలు అధికార పక్షానికి మింగుడు పడటంలేదు. తమ కార్యాలయాన్ని చూస్తే, తన చేతకానితనం తనకు కనిపిస్తోందనీ ఆ అపరిచితుడు చెప్పుకుంటున్నారు. హతోస్మి....

-ఖాన్

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com

సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ,వారపత్రిక
రాజధాని వార్తలు
క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ.

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18